నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 30 ఆగస్టు 2024 15 పేజీలు

# జిల్లాలో చర్చనీయాంశంగా సూర్య "చీట్" కాయిన్ కథనం



- మూసిన కంపెనీల సైట్లు తెరుచుకునేది ఎన్నడో
- పలువురు నాయకుల దగాకు అమాయకుల బలి
- తమ పెట్టుబడి తిరిగొస్తుందనే ఆశతో ఇన్వెస్టర్ల ఎదురుచూపు

**సూర్య జగిత్యాల**

అంతటా బిట్ కాయిన్ జగిత్యాలలో "చీట్" కాయిన్ అనే శీర్షికన ఈ నెల 27 న సూర్య దినప త్రికలో ప్రచురితమైన కథనం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. ఎంతో మంది బాధితులు సూర్య దినపత్రికకు ఫోన్ చేసి తమ గోడు వెళ్ళబోసు కున్నారు. అయితే బిట్ కాయిన్ వ్యాపారంలో పెట్టుబడులను పలువురు ప్రజాప్రతినిధులు కూడా ప్రోత్సహించినట్టు తెలుస్తుంది. సమాజంలో తమకు ఉన్న పలుకుబడిని పెట్టుబడిగా పెట్టి ఇన్వెస్టర్లను ఆకర్షించినట్టు సమాచారం. 2లో


సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 27 ఆగస్టు 2024 8 పేజీలు
అంతటా బిట్ కాయిన్..
జగిత్యాలలో "చీట్" కాయిన్..!
- జిల్లాలో వందల కోట్లలో పెట్టుబడులు
- మొదట్లో లక్షల్లో సంపాదన
- తర్వాత ముఖం చాటేసిన కంపెనీలు
- అయోమయంలో ఇన్వెస్టర్లు
సూర్య జగిత్యాల

క్రీడా పాఠశాలల్లో
## అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం

- త్వరలో పోస్టులన్నీ భర్తీ, కోచ్‌లను నియమిస్తాం
- రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ క్రీడా పాఠశాలలో అన్ని సౌకర్యాలూ కల్పిస్తామని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామని, కోచ్‌లను నియమిస్తామని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు క్రీడా పాఠశాలలు మంజూరు కాగా అందులో ఒకటి కరీంనగర్‌కు కేటాయించామని తెలిపారు. వివిధ రకాల క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ (మిగతా 2లో)



పంచాయతీ ఎన్నికలకు
## పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితాను సిద్ధం చేయాలి
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి 2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





## ఓవైసీ కాలేజీలను కూల్చే దమ్ముందా..

**సూర్య రాజన్న సిరిసిల్ల**

- హైడ్రా చర్యలపై కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్
- ఇతర కాలేజీలకు నోటీస్ ఇచ్చి ఓవైసీ కాలేజీలకు ఎందుకు ఇవ్వలేదు
- బిఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య లోపాయ కార్యకారి ఒప్పందం 2లో
- కవిత బెయిల్ కోసం వాదించిన లాయర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యుడు అయ్యారు
- సిరిసిల్ల నేతన్నలకు విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలి



# జిల్లాలో చర్చనీయాంశంగా సూర్య “చీట్” కాయిన్ కథనం

**సూర్య జగిత్యాల**

జిల్లా స్థాయి మాజీ ప్రజాప్రతినిధి భర్త కూడా బిట్ కాయిన్ వ్యాపారంలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోయినట్టు జిల్లాలో ప్రచారం జరుగుతుంది. కాగా ప్రజా సేవ చేయడం కోసం ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకుంటే ప్రజలకు లేనిపోని ఆశ చూపి తమ జేబులు నింపుకున్న కొందరు ప్రజా ప్రతినిధుల పై వారిని నమ్మి పెట్టుబడులు పెట్టిన పలువురు ఇన్వెస్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల పట్టణంలో పలువురు కౌన్సిలర్లు కూడా తామేమి తక్కువ కాదన్నట్టు బిట్ కాయిన్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టి తమను నమ్మిన అమాయకపు ప్రజలతో కూడా ఇన్వెస్ట్ చేపించినట్టు సమాచారం. జగిత్యాల కౌన్సిలర్లలో కొందరు ధనాశతో తమ వార్డు పరిధిలో ఇండ్లు నిర్మించుకునే వారిని ఇబ్బందులకు గురి చేయడం, డబుల్ బెడ్ రూం ఇండ్ల కేటాయింపులో చేతివాటం ప్రదర్శించడం వంటి ఆరోపణలు ఎదుర్కొనగా తాజాగా బిట్ కాయిన్ వ్యాపారంలో పెట్టుబడులను పెట్టించి తమ జేబులు నింపుకున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తమ పబ్బం గడుపుకోవడం కోసం ఎన్నో పార్టీలు మారి ప్రజలతో ఛీ కొట్టించుకున్న ఒకరిద్దరు కౌన్సిలర్లు అయితే మరీ బరితెగించి రకరకాల ఆన్ లైన్ బిట్ కాయిన్ కంపెనీలలో ఇన్వెస్ట్ చేపించారని, ప్రజా సేవ చేయవలసిన వీరు ప్రజలను “షేవ్” చేస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాలకు చెందిన ఓ నాయకుడైతే బిట్ కాయిన్ వ్యాపారంలో కంపెనీలు చేతులెత్తేసినా తనకు ఏమి కాదని, తాను ఎమ్మెల్యే అనుచరుడినని, పోలీస్ ఉన్నతాధికారులు సైతం సన్నిహితంగా ఉంటారని ప్రచారం చేసుకుంటున్నాడని తెలిసింది. ఈ క్రమంలో ఈ వ్యాపారంతో ఎలాంటి సంబంధం లేని ఎమ్మెల్యేను కూడా బద్నాం చేస్తున్నారని చర్చ కొనసాగుతుంది. ఇదిలా ఉండగా బిట్ కాయిన్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టిన సామాన్యులు ఎప్పటికైనా మళ్ళీ వ్యాపారం తెరుచుకోక పోతుందా, తమ డబ్బులు తమకు తిరిగి రాకపోతాయా, వాటితో చేసిన అప్పులు తీర్చకపోతామా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.

**నాడు ఐపీ దాఖలు చేసిన వ్యక్తి నేడు కోటీశ్వరుడు**

అవసరానికి మించి అప్పులు చేసి అవి తీర్చే దారి లేక రెండు సార్లు ఐపి దాఖలు చేసిన ఓ వ్యక్తి బిట్ కాయిన్ వ్యాపారం పుణ్యమా అని నేడు కోటీశ్వరుడయ్యాడని జిల్లాలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సమీప జిల్లాకు చెందిన ఆ వ్యక్తి అక్కడ అప్పులు ఎక్కువై ఐపి దాఖలు చేసి జగిత్యాల జిల్లాలోను ప్రజలను బురిడీ కొట్టించి అప్పులు చేసి మరోసారి ఐపి దాఖలు చేసి జిల్లా కేంద్రానికి మకాం మార్చిన ఆ వ్యక్తి బిట్ కాయిన్ వ్యాపారంలో రోజుకు రూ 8 లక్షల వరకు సంపాదించాడని, ఆ డబ్బులతో ఖరీదైన కారు, స్థిరాస్తులు సంపాదించాడని సమాచారం. తనను నమ్మి పెట్టుబడులు పెట్టిన వారికి మాత్రం నేను ముందే చెప్పాను..రాత్రికి రాత్రి ఆన్ లైన్ సైట్ మూసివేసినా నాకు ఎలాంటి సంబంధం లేదని భూకాయిస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా పోలీసులు బిట్ కాయిన్ వ్యాపారం జోరుగా కొనసాగించిన వారిని విచారించి, అక్రమ వ్యాపారం అని తేలితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకున్నట్టయితే అమాయక ప్రజలు పెట్టుబడులు పెట్టి ఇరుకున పడకుండా ఉంటారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# ఓవైసీ కాలేజీలను కూల్చే దమ్ముందా..

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

హైదరాబాద్ పాతబస్తీలోని సల్కం చెరువును కబ్జా చేసి ఎంఐఎం నాయకులు ఓవైసీ కట్టిన కాలేజీలను కూల్చే దమ్ము రేవంత్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్. గురువారం సిరిసిల్ల నియోజకవర్గంలోని పలువురు బిజెపి కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన అనంతరం బండి సంజయ్ మీడియాను ఉద్దేశించి మాట్లాడారు. హైదరాబాదులో హైడ్రా చేపడుతున్న కూల్చివేతలను సమర్థించిన ఆయన,అందరి విషయంలో ఒకే విధంగా నడుచుకోవాలన్నారు.చెరువులను కబ్జా చేసి కళాశాలలు నిర్మించారని మల్లారెడ్డి,రాజేశ్వరరెడ్డిల కాలేజీలకు నోటీసులు ఇచ్చిన హైడ్రా, ఓవైసీ కాలేజీలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తమ కాలేజీ లపై చేయి వేస్తే మీ సంగతి చూస్తాం అంటూ ఓవైసీ చేసిన బెదిరింపులకు రేవంత్ రెడ్డి భయపడ్డాడా? అని ప్రశ్నించారు. ఓవైసీ కాలేజీకి వచ్చే అకాడమిక్ ఇయర్ వరకు వెసులుబాటు ఇస్తామని ఒక అధికారి ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించిన బండి సంజయ్, అలా చేస్తే మిగతావారు కూడా



వెసులుబాటు కావాలని కోరుతారన్నారు. ఓవైసీ కాలేజీలో చదివే విద్యార్థులకు ఇతర మంచి కాలేజీలో అడ్మిషన్లు ఇప్పించి, చెరువులో నిర్మించిన భవనాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాన్వాడ ఫామ్ హౌస్ కూడా అక్రమ కట్టడం అని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారని, మరి ఆ ఫామ్ హౌస్ పై చర్యలు తీసుకునేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు.

**- కాంగ్రెస్,బిఆర్ఎస్‌ల మధ్య లోపాయకారి ఒప్పందం**

రాష్ట్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీల మధ్య లోపాయ కారి ఒప్పందం ఉందని,ఆ రెండు పార్టీలు ఒకటవబోతున్నాయని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కల్వకుంట్ల కవిత బెయిల్ కోసం వాదించిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్యసభ అభ్యర్థిగా నిలుచున్నారని, అతనికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ కూడా అభ్యర్థిని నిలబెట్టలేదని గుర్తు చేశారు. హైదరాబాదులో బిఆర్ఎస్,కాంగ్రెస్ మధ్య ఒప్పందాలు జరిగాయని, అప్పగింతలు అమెరికాలో జరుగుతాయని అన్నారు.

**-సిరిసిల్ల నేతన్నల విద్యుత్ బకాయిలు మాఫీ చేయాలి**

సిరిసిల్ల పట్టణంలోని నేతన్నల విద్యుత్ బకాయిలను మాఫీ చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. నేత కార్మికులను గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మోసం చేస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మోసానికే పాల్పడుతోందని విమర్శించారు. సబ్సిడీ లేకుండా నేత కార్మికులు విద్యుత్ బిల్లులు కట్టాలంటే ఆస్తులు అమ్ముకోవాల్సిందేనన్నారు. నేత కార్మికులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని, సబ్సిడీపై విద్యుత్ ని ఇవ్వడమే కాకుండా, గతంలో ఉన్న బిల్లులను మాఫీ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అవసరమైతే ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖ కూడా రాస్తానన్నారు.

# నాకు న్యాయం చేయండి సారూ...

**-దళిత మహిళ అని చూడకుండా విచక్షణారహితంగా కొట్టి దూషించిండ్రు**

**-రాష్ట్ర డీజీపీ, మానవ హక్కుల కమిషన్, ఎస్సీ,ఎస్టీ కమిషన్, మహిళ కమిషన్ కు ఫిర్యాదు చేసిన జనగామ స్వప్న**



**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) కేంద్ర కమిటీ నాయకుడు మడ్డి ఎల్లయ్య అతని అనుచరులు తను ఒక దళిత మహిళా కార్మికురాలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా కొట్టి, దూషించారని.. తనకు న్యాయం చేయాలంటూ రాష్ట్ర డీజీపీ, మానవ హక్కుల కమిషన్, ఎస్సీ,ఎస్టీ కమిషన్, మహిళ కమిషన్ ను జనగామ స్వప్న ఆశ్రయించారు. ఈ మేరకు బాధితురాలు స్వప్న గురువారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ముఖ్య నేత బొంకురి మధు నేతృత్వంలో సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య నేతలతో కలిసి తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ రెడ్డి, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య, కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, తెలంగాణ ప్రభుత్వ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద, మానవ హక్కుల కమిషన్, నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్ డైరెక్టర్ ను కలిసి తనపై జరిగిన దాడిని వివరిస్తూ దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒక పథకం ప్రకారం తన స్నేహితులతో కలిసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న తనను మడ్డి ఎల్లయ్య అతని ఇంటికి రప్పించుకొని, అతనితో పాటు అతని కుటుంబ సభ్యులు, అను చరులు తనపై విచక్షణారహితంగా దాడి చేసి, కులం పేరుతో తిడుతూ కొట్టడం ద్వారా రక్త గాయం అయినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు నిర్లక్ష్యంగా వ్యవహరించి, దాడి చేసిన వారికి లాభం చేకూరే విధంగా వ్యవహరించారని డీజీపీ కి స్వప్న ఫిర్యాదు చేశారు. మడ్డి ఎల్లయ్య అతని అనుచరులు తనను కులం పేరుతో తిడుతూ రక్తం వచ్చేటట్టు కొట్టి, తనపై హత్యాయత్నానికి పాల్పడిన వారిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని బాధితురాలు స్వప్న ఎస్సీ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్ ను వేడుకున్నారు. అదేవిధంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, రాష్ట్ర కమిటీ కేంద్ర కమిటీ ముఖ్య నేతలు జనగామ స్వప్నకు న్యాయం చేయాలని, స్వప్న పై దాడి చేయడమే కాకుండా కులం పేరుతో దూషించి రక్తం వచ్చేటట్టు కొట్టిన వారిని చట్ట పరిధిలో కఠినంగా శిక్షించాలని ఆయా కమిషన్ ల చైర్మన్ లకు వినతి పత్రాలు అందజేశారు.

## క్రీడా పాఠశాలల్లో అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం

**(మొదటి పేజి తరువాయి)**

స్థాయిలో రాణించిన వారి చిత్రపటా లతో పాటు వారి చరిత్రను తెలిపే విధంగా క్రీడాపాఠశాలలో గ్యాలరీ ఏర్పాటు చేయాలని సూచించారు. కరీంనగర్ క్రీడా పాఠశాలలో ఈత కొలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్రీడా పాఠశాలలో క్రీడాకారులకు అవసరమైన వివిధ రకాల ఆటవస్తువులను ఏర్పాటు చేయాలన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలకు చెందిన క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మమేకమైన మంత్రి వారి కావాల్సిన సౌకర్యాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి అందిస్తున్న పోషకాహారం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులకు ట్రాక్‌సూట్‌తో పాటు స్పోర్ట్స్ షూలను అందజేశారు. ఈ సందర్భంగా క్రీడా పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన యోగా, కరాటే, జిమ్నాస్టిక్స్ ఆకట్టుకున్నారు. ధ్యాన్ చంద్ జయంతి సంద ర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ లోని స్పోర్ట్స్ పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూల మాలలు వేశారు.ఈ కార్యక్ర మంలో జిల్లా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశయ్, మున్సిపల్ కమిషనర్ చాయత్ బాజ్‌పెయ్, అర్‌డిఓ మహేశ్వర్, డి.వై. ఎస్.ఓ శ్రీనివాస్ గౌడ్, క్రీడా పాఠశాల ప్రిన్సిపాల్ లీలాప్రసాద్ పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి కలెక్టర్ లను ఆదేశించారు. హైదరాబాద్ నుండి అయన జిల్లా కలెక్టర్లతోపంచాయతీ ఎన్నికల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా మండల,జిల్లా అధికారులు ప్రతి గ్రామపంచాయతీ లో ఓటర్ల వివరాలు సరిచూడలన్నారు..ప్రతి గ్రామంలో 600 నుండి 650 ఓటర్లు ఉన్నట్లయితే,ప్రతి 50 మందికి ఒక పోలింగ్ బూత్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏలాంటి ఇబ్బందులు ఉన్న జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆ ఇబ్బందులను అధికమించాలని అన్నారు. సెప్టెంబర్ 6న వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురించాలని అన్నారు . ఈ జాబితాపై సెప్టెంబర్ 7 నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించాలని వివరించారు . సెప్టెంబర్ 21న వార్డుల వారీగా తుది జాబితా ను సిద్ధం చేయాలి అని అన్నారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరి ఓట్లు ఒకే పోలింగ్ కేంద్రం, వార్డులో ఉండే విధంగా చేపట్టిన(ఓటరు మెర్జింగ్) ప్రక్రియను పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా పంచాయతీరాజ్ అధికారి రవీందర్, రెవెన్యూ డివిజన్ అధికారులు మహేష్, రమేష్ పాల్గొన్నారు.



## మహిళల్లో పిరియడ్స్ ఒక సర్వ సాధారణ ప్రక్రియ

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళల్లో పిరియడ్స్ ఒక సర్వ సాధారణ ప్రక్రియ అని, ఈ ప్రక్రియపై ఉన్న అపోహలను వీడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు . యునిసెఫ్ ఆధ్వర్యంలో నగరంలోని స్వశక్తి కళాశాలలో గురువారం ఐ.సి.డి.యస్, మెప్మా, ఐ.కె.పి, వైద్య, విద్య శాఖ సిబ్బందికి రుతుక్రమ పరిశుభ్రతపై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పొందినవారంతా పాఠశాలల్లో విద్యార్థినులకు, గ్రామస్థాయిలో మహిళలకు నెలసరి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. బాలికలు, మహిళలు రుతుక్రమ సమయంలో సామాజిక నిబంధనలు ఎదుర్కోవడంతో పురుషుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఆకుకూరలు, పల్లీలు, బెల్లం వంటి ఆహారం తీసుకోవడం ద్వారా మహిళలకు ఐరన్ లోపం ఉండదని, దీనివల్ల రుతుక్రమ ఇబ్బందులు తొలగిపోతాయని తెలిపారు. రుతుక్రమ సమయంలో రోజూవారీ ఆహారంపై ఎలాంటి నియమం ఉండదని, అలాంటి అపోహలు వీడాలని సూచించారు. మంచి ఆహారం తీసుకోవాలని, ఎక్కువ మొత్తంలో నీరు తాగాలని, యోగా, వ్యాయామం వంటివి చేయాలని అన్నారు. మహిళా సంఘాల సమావేశాల్లో, శుక్రవారం సభ, ఆరోగ్య మహిళ కార్యక్రమాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి మహిళల్లో ఉన్న అపోహాలు తొలగించాలని శిక్షణకు హాజరైన వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశయ్, ట్రెయినీ కలెక్టర్ అజయ్ యాదవ్, యునిసెఫ్ రిసోర్స్‌పర్సన్ డాక్టర్ శాంతి, నిర్వాహకులు కాశీనాథ్, ఆర్.సి.ఓ కిషన్‌స్వామి, రిసోర్స్‌పర్సన్ అంజలి, కో-ఆర్డినేటర్లు రమేష్, వేణు, రవి, కల్యాణి పాల్గొన్నారు.

# నీ పాపాలు బయటపడే రోజులు దగ్గర్లోనే ఉన్నయ్

- టార్గెట్లు పెట్టి వసూలు చేసే చరిత్ర నీది.. కదా..? సునీల్ రావు - కాంట్రాక్టర్లు, బిల్డర్లు, బాధితులు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నారు

- దొంగతనంగా అమెరికాకు వెళ్ళిన చరిత్ర నీది..? - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మేయర్ సునీల్ రావు నిత్యం ప్రజలకు సేవ చేయడం ఏమో కానీ, నిత్యం టార్గెట్లు పెట్టి పెద్ద ఎత్తున వసూళ్ళు చేస్తున్నారని ప్రజలే బాహాటంగా విమర్శిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆరోపించారు. ప్రజలే నీ అక్రమాలను చీకడుతున్నారని, దగ్గర్లోనే నీ పాపాలు బయట పడడం ఖాయమని మండిపడ్డారు.గురువారం వెలిచాల రాజేందర్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు.బీసీ డిప్యూటీ మేయర్ మహిళకు ఇన్చార్జి మేయర్ పదవి బాధ్యతలు ఇవ్వద్దన్న ఏహ్య భావం ఉన్న వాడివి నువ్వు నీ పార్టీ సహచరులు మాజీ మేయర్ రవీందర్ సింగ్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూప రాణి, కార్పొరేటర్ కమల్జిత్ కౌర్ నీ అవినీతి మీద ఎందుకు విరుచుపడుతున్నారని ప్రశ్నించారు. నీవు నిజాయితీపరుడివే అయితే నీ పార్టీ సహచరులు ఎందుకు నిలదీస్తున్నారని పేర్కొన్నారు. భూ కబ్జా విషయంలో పోలీస్ కమిషనర్ గారి మూడో కన్ను నీ మీద పడిందని జనం కొడైకొస్తున్నారని, త్వరలోనే నీకు తగిన శాస్తి జరుగుతుందని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు సేవయేమో కానీ నిత్యం టార్గెట్లు పెట్టి పెద్ద ఎత్తున డబ్బులు దండుకుంటూ వసూల్ రాజాగా పేరు తెచ్చుకున్నావని ఆరోపించారు. జనమే ఇలా అనుకుంటున్నారని, వారే నీ వ్యవహారాన్ని బట్ట బయలు చేయనున్నారని పేర్కొన్నారు. నా సత్య శీలత, నిజాయితీ ప్రజలకు తెలుసు అని, నా గురించి మాట్లాడే అర్హత సునీల్ రావుకు లేదని పేర్కొన్నారు.బిల్డర్స్, కాంట్రాక్టర్లు అంత మూకుమ్మడిగా నీ మీద ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారని. నీ వల్ల నష్టపోయిన వాళ్లు బాధితుల సంఘం పెట్టుకొని ఫిర్యాదు సంస్థలకు నీ అవినీతి వ్యవహారాలన్నీ పూసగుచ్చినట్టు ఫిర్యాదు చేయడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. నువ్వు చేసిన అవినీతి అక్రమాలు పాపాల పుట్ట పగిలే రోజు దగ్గర పడిందని తెలిపారు. సునీల్ రావు ముందున్నది ముసళ్ల పండుగ ఇక కాసుకో అని సవాల్ విసిరారు. అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదని సునీల్ రావును హెచ్చరించారు. కరీం నగర్ కార్పొరేషన్ స్మార్ట్ సిటీ పనుల్లో ప్రజాధనాన్ని పెద్ద ఎత్తిన దుర్వినియోగం చేసిన ఘనత సునీల్ రావు దేనని మండిపడ్డారు. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ సునీల్ రావని, కరీంనగర్ లో ఎవరిని అడిగినా ఈ విషయం చెప్తారని పేర్కొ న్నారు. సునీల్ రావు అవినీతిని ప్రభుత్వం బయ టకు తీసి కక్కిస్తుందని ఆరోపించారు. తనపై అవాకులు చవాకులు పేలిస్తే ఊరుకునేది లేదని, నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న తనపై ఇష్ట రాజ్యాంగ మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తాను ఏంటో కరీంనగర్ ప్రజలకు తెలుసని, ప్రజల కష్టంలో సుఖంలో నిరంతరం అందుబాటులో ఉంటున్నానని తెలిపారు. పాము పుట్టలో దూరినట్టు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి దూరడం సునీల్ రావుకు అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. నీకు రాజకీయ బిక్ష పెట్టిందే కాంగ్రెస్ పార్టీ అని, నమ్ముకున్న నాయకులను నట్టేట ముంచిన ఘనత నీకు దక్కుతుందని ఆరోపించారు. కాంగ్రెస్లో అనేక ఏళ్లు ఉండి పదవుల కోసం పార్టీ మారిన చరిత్ర నీది అని ప్రశ్నించారు. కౌన్సిలర్ గా, కార్పొరేటర్ గా ఏండ్ల పాటు పదవులు అనుభవించి నమ్మిన పార్టీని, నాయకులను మోసం చేసిన నీచ సంస్కృతి నీది కాదా అని మండిపడ్డారు.పదవికాంక్షతోనే బీఆర్ఎస్ లో చేరి, ఆ పార్టీలో కష్టపడ్డ వారిని నట్టేట ముంచి దొడ్డిదారిన మేయర్ అయిన ఘన చరిత్ర నీది కాదా అని ప్రశ్నించారు.నీ అవినీతి, అక్రమాలు నీ వ్యవహారాన్ని కరీంనగర్ ప్రజలంతా గమనిస్తున్నారని, ప్రజలే ఛీ కొడుతున్నారని, త్వరలోనే నీకు తగిన శాస్తి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.సునీల్ రావు నీతులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఎద్దేవా చేశారు. బీసీ డిప్యూటీ మేయర్ మహిళకు ఇన్చార్జి మేయర్ బాధ్యతలు అప్పగించకుండా దొంగతనంగా అమెరికా పారిపోయారని వెలిచాల రాజేందర్ రావు మండిపడ్డారు.



# అత్యుత్తమ సాంకేతికతతో వినియోగదారులకు సేవలు

- కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్

**సూర్య కరీంనగర్ టౌన్**

ఎల్లప్పుడూ వినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని.కరీంనగర్ సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు . ప్రతి ఒక్క పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంభిస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా సైది (System Average Interruption Duration Index), సైఫీ (System Average Interruption Frequency Index) అని అంతరాయాలకు కొలమానంగా తీర్చిద్దిదడం జరిగిందని తెలిపారు. సగటు వినియోగదారునికి కలిగే అంతరాయం, సగటున వినియోగదారునికి ఎన్ని సార్లు జరిగిన అంతరాయం పై రియల్ టైం డాటాను క్రోడీకరించి వాస్తవ గణాంకాల ఆధారంగా విశదీకరించి అంతరాయాలు జరగకుండా సత్వర చర్యలు తీసుకొని విద్యుత్ అంతరాయాలు కనిష్ఠ స్థాయికి తీసుకొచ్చామన్నారు. షెడ్యూల్ మెయింటనెన్స్ అంతను కూడా యాప్‌లో పొందుపరుస్తున్నామని తద్వారా కాలానుగుణంగా పూర్తి అయ్యి తద్వారా అంతరాయాల సమయం తగ్గిందన్నారు. డిస్కమ్ కు సంబంధించిన ప్రతి సమాచారాన్ని చూసే డాష్ బోర్డు అప్లికేషన్‌ను పెంపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా వర్క్ ఫోర్స్ మేనేజిమెంట్, అవుట్‌ఏజ్ మేనేజిమెంట్ సిస్టం, డిమాండ్ సైడ్ మేనేజిమెంట్, వినియోగదారుల పోర్టల్, సిటిజన్ మేనేజిమెంట్, మీటర్ డాటా మేనేజిమెంట్, అస్సెట్ మేనేజిమెంట్ సమగ్ర వివరాలు తెలుసు కొనే వీలుంటుందని అన్నారు. బిల్లింగ్, కలెక్షన్, అంతరాయాలు. ఫిర్యాదుల వివరాలు కమాండ్ కంట్రోల్ లాగా ఒకటే చోట ప్రతి ఒక్క పూర్తి సమాచారాన్ని తెలుసుకొనే వీలుంటుందని వివరించారు. ఎక్కడ ఎం జరిగిన ఆ సమాచారాన్ని ఇందులో తెలుసుకునే సదుపాయం ఉంటుందని, చాట్ బాట్, ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం వినియోగదారులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని తద్వారా వారి సమస్యలు త్వరిత గతిన పరిష్కారం అవుతాయని అన్నారు. వర్షాలు, ఈదురుగాలులు, సాంకేతికంగా విద్యుత్ సరఫరా లో సమస్యలు తలెత్తినప్పుడు ప్రత్యామ్నాయ సరఫరా అందించడం వలన వినియోగదారులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తద్దని తదనుగుణంగా అన్ని ఫీడర్లకు ప్రత్యామ్నాయ సరఫరా అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. చాల వరకు 33KV, 11KV ఇంటర్ లింకింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. వినియోగదారు లకు మరింత నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరా అందించడానికి ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకొని అందుకు అనుగుణంగా అభివృద్ధిలో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

## గోవులను సందర్శించిన జిల్లా వెటర్నరీ అధికారి

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్ గ్రామంలోని మృత్యుంజయ ఆలయ గోశాల వద్ద ఉన్నటువంటి గోవులు ఇటీవల అక్రమంగా తరలిస్తున్నటువంటి గోవులను పట్టుకున్న అధికారులు ఆలయంలోని గోశాల వద్ద ఉంచారు.వీటిని గురువారం DVAHO అధికారి శంకర్ గోవుల యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో రాధాకృష్ణ గోవుల రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు, మౌనిక తిమ్మాపూర్ వెటర్నరీ డాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్గా పులి కృష్ణ నియామకమైన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.వీరిలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ మాజీ కార్పొరేటర్ వైద్యుల శ్రీదేవి, మాజీ కార్పొరేటర్ పరిశెట్టి భూమయ్య ఉన్నారు.

## దుర్శేడ్‌లో హెల్త్ క్యాంప్

**సూర్య కొత్త పల్లి / కరీంనగర్ రూరల్**



దుర్శెడ్ గ్రామంలో ఎంపిడిఓ ఆదేశాల మేరకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు.గ్రామంలో 51 మందికి ఓపి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి, ఏపీవో పద్మ ఆశ వర్కర్ అనిత, కారో బార్ మురళి పాల్గొన్నారు.

## సెయింట్ పాల్స్ హై స్కూల్ లో తెలుగు భాషా దినోత్సవం

**సూర్య కరీంనగర్ టౌన్**




సెయింట్ పాల్స్ హైస్కూల్, కరీంనగర్‌లో ఆగస్టు 29, 2024 న తెలుగు భాషా దినోత్సవం ఉత్సాహంగా, గర్వంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష, సాంస్కృతిక పరిరక్షణకు కృషి చేయడమే లక్ష్యంగా, కవితా వాచనాలు, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమం లో 10వ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన రామాయణంలో బాలకండం నాటిక అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల చైర్మెన్ రాజ్ కుమార్, ప్రిన్సిపాల్ లీనా ప్రియదర్శిని, తెలుగు వారసత్వాన్ని పరిరక్షించుకోవడం యొక్క ప్రాముఖ్యతను దృష్టి పెట్టారు. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభను గుర్తిస్తూ బహుమతులు ప్రదానం చేసి కార్యక్రమం ముగిసింది. తెలుగు భాషపట్ల విద్యార్థుల్లో గౌరవాన్ని పెంపొందించడంలో పాఠశాల యొక్క నిబద్ధతకు ఈ వేడుక నిదర్శనం ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు శృతి రెడ్డి, ఆఫ్రిన్, అరుణ, పాల్గొన్నారు.

## మన్నెంపల్లిలో ఘనంగా జాతీయ క్రీడ దినోత్సవం

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం మన్నెంపల్లి గ్రామంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం మోహన్ రావు ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ విజయ్ కుమార్ హాజరై జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో కలిసి ఆయన 2కె రన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా హైస్కూల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, మాజీ ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రయివేటు కంటే ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు కావల్సిన అన్ని రకాల వసుతులు కల్పిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని అన్నారు. 2కె రన్ అనంతరం హెడ్ మాస్టర్ తన సొంత ఖర్చులతో విద్యార్థులకు మెడల్ లను ప్రదానం చేశారు. అనంతరం జాతియ స్థాయి క్రీడా కారుడు మేడి అంజయ్య శాలువా కప్పి సన్మానించారు. అలాగే మేడి అంజయ్య,పొన్నం అనిల్ గౌడ్ విద్యార్థులకు టీ షర్ట్, బెల్ట్‌లను అందిస్తామని ప్రకటించడంతో పాఠశాల ఉపాధ్యాయులు వారిని శలువతో సన్మానించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, ఉపసర్పంచ్ అనిల్ గౌడ్, రావుల శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్ పాఠశాలలో
## జాతీయ ఆటల దినోత్సవ, తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**




మేజర్ ద్యాన్ చంద్ జన్మదినమైన జాతీయ ఆటల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఆర్విన్ పాఠశాలలో ఆటల దినోత్సవాన్ని, గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు మన దేశానికి చెందిన ప్రముఖ క్రీడాకారుల గురించి చక్కగా వివరించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మెన్ బి.రమణరావు హాజరై బారత మాజి హాకీ క్రీడాకారుడు మేజర్ ద్యానంద్రి సేవలను కొనియాడారు. ప్రతిఒక్కరు కూడా ఆటలకి ప్రాదాన్యం ఇవ్వాలని అన్నారు. తెలుగు భాషా దేశ భాషలందు ఎంతో ప్రత్యేకమైనది అన్నారు. తెలుగు తియ్యనైన భాష అని అన్నారు. గిడుగు రామమూర్తి తెలుగు భాష శాస్త్రవేత్తగా వెలుగొందారని తెలిపారు. వారు చేసిన కృషి ఫలితమే నేడు మన భాషను కాపాడుకోగలుగుతున్నామని వివరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన తెలుగు భాషకు చెందిన నృత్యాలు, ఆటలకు సంబందించిన వ్యాయామనృత్యం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్ బి. విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

జగిత్యాల

శుక్రవారం 30 ఆగష్టు 2024



## గద్దర్ ఆశయాలకు ప్రభుత్వం సహకారంతో పనిచేస్తా... సాన యాదిరెడ్డి

**సూర్య ఎండపల్లి**

ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెంది, సినీ నిర్మాత ,దర్శకులు,ప్రముఖ న్యాయవాది, సేవా పరులు సానా యాదిరెడ్డి కి ఇటీవల గద్దర్ అవార్డు కమిటీలో సలహా దారులుగా నియామకం జరిగిన విషయం తెలిసిందే. దీంతో సొంత గ్రామంలో ప్రజల్లో అభిమానుల్లో సానా యాదిరెడ్డి పై మరింత గౌరవం పెరిగింది. ఈ సందర్భంగా గురువారం రోజున తన సొంత గ్రామంలో ప్రజలు, అభిమానులు, ఐ జేయు పాత్రికేయ మిత్ర బృందం, ఆద్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు, అవార్డు కమిటీలో సలహా దారులుగా నియామకం తర్వాత సొంత గ్రామానికి వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సానా యాదిరెడ్డి



మాట్లాడుతు ఇది చిన్న కార్యక్రమమే అని గద్దర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం విధి విధానాల నిర్వాహణకు పూర్తి భాధ్యతగా గద్దర్ అవార్డు కమిటీకి ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించి కమిటీ సలహా దారుల అందరి సహకారంతో ఈ అవార్డు కు మరింత పేరు ప్రఖ్యాతలు, తీసుకు వస్తామని ఈ అవార్డు కమిటీలో చోటు దక్కడం చిన్న విషయమే కానీ సాధించాల్సింది ఎంతో ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బిసగొని సత్యం గౌడ్, గ్రామ ఉపాధ్యక్షులు గోనె సంతోష్ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు గొల్ల పెల్లి శ్రీజ మల్లేశం, తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల. ప్రధాన కార్యదర్శి బూసారపు భూమయ్య మాజి ఉప సర్పంచ్ బిస్ గొని శ్రీనివాస్ బుసారపు రవి,గొల్ల పెల్లి శంకరయ్య,యూత్ అధ్యక్షులు మడ్డి మహే ష్, గౌడ సంఘం ఉపాధ్యక్షులు బి స గొని అంజి, బిసగొని తిరుపతి, గ్రామ వేణు గోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ సానా మారు తి, ప్రేమ్ కుమార్ గుండ శ్రీనివాస్,మూల ప్రశాంత్, గుండ మహేష్ గ్రామ యువత, ప్రజలు , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, అభిమానులు పాల్గొన్నారు.

## క్రీడలతో పాటు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ

### - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ప్రభుత్వం క్రీడలతో పాటు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో గురువారం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి,క్రీడలను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఒలంపిక్స్ లక్ష్యం గా రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం అని ముఖ్యమంత్రి అన్నారని తెలిపారు. స్పోర్ట్స్ హబ్ గా గచ్చిబౌలి ని తీర్చిదిద్దుతాము అని ముఖ్యమంత్రి అన్నారన్నారు. రాష్ట్ర,కేంద్రం నిధులతో క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. గతంలో వివేకానంద మైదానం అభివృద్ధి కి నిదులు మంజూరు చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,జిల్లా అధికారులు డా.నరేష్,సాయిబాబా, కమిషనర్ సమ్మయ్య, డి వై ఎస్ వో రవి, టి ఎన్ జి వో సభ్యులు భోగ శశిధర్, రాజేందర్, నాగెందర్ రెడ్డి, రవి బాబు,నాయకులు రామ్మోహన్ రావు,కొలగణి సత్యం, సుధాకర్,గిరి,శరత్ రావు,గట్టు రాజు, చారి, ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు యువత క్రీడల్లో రాణించాలి

**సూర్య, రాయికల్**



విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అడ్వకేట్ మచ్చ శేఖర్ అన్నారు.గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్,బత్తిని భూమయ్య,ఆకు రాజేందర్ లను సాలువ, మెమొంటోతో ఘనంగా సన్మానించారు.వాలీబాల్ యువ క్రీడాకారులకు క్లబ్ సభ్యులు రెండు వాలీబాల్ ను అందించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ యువత,విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు.గ్రామీణ క్రీడాకారులను గుర్తించి క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.క్రీడాకారులను తయారు చేసి జిల్లా, రాష్ట్రస్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి దూరం చేసి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ జడ్ సి మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడాకారులు లయన్స్ వాసం ప్రసాద్,దాసరి గంగాధర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,రమేష్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర్ శర్మ, గంగరాజం,లక్కడి రాజారెడ్డి,వాలీబాల్ క్రీడాకారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సమరసతా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

**సూర్య మెట్‌పల్లి**



తెలంగాణ సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 వ తేదీన పట్టణంలోని వీ ఆర్ ఎమ్ గార్డెన్ లో నిర్వహించే సమరసతా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ సమితి సభ్యులు కోరారు. లోకమాత అహల్య బాయ్ హొల్కర్ 3 వందల సంవత్సరాల జయంతి సంబరాలలో భాగంగా ఆమె చరిత్రను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మాజీ గవర్నర్ సీ హెచ్ విద్యాసాగర్ రావు, సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర మహిళా కన్వీనర్ రుక్మిణి, కన్వీనర్ అప్పల ప్రసాద్ లు హాజరు కానున్నారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ బెజ్జారపు మురళీ, పొహర్ తుకారాం, గుంటుక గంగాధర్, కొల్లేపు శ్రీనివాస్, దేశ రాజు దేవ లింగం, ఓగులపు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కొరకు - కుటుంబాల నిర్ధారణ

**సూర్య పెగడపల్లి**

పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం రైతు రుణ మాఫీ కొరకు 2 లక్షల లోపు వ్యక్తిగత రుణాలు తీసుకొని, రేషన్ కార్డులు లేని రైతులను, వారి కుటుంబ సభ్యులను రైతు భరోసా యాప్ లో రైతు కుటుంబాలుగా గుర్తించడం కొరకు వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ మాఫీ పెగడపల్లి మండల ఇంచార్జ్, ఏ ఈ వో మల్లేశం పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా,తెలుగు భాష దినోత్సవ వేడుకలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని రామ కృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల లో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు, తెలుగు భాషా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించినారు. విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహించి క్రీడా స్ఫూర్తిని పెంపొందించినారు.విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి ఉండాలని క్రీడల ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చుని,. అదేవిధంగా మాతృభాష తేనె వంటి తీయదనం కలదని, ఏ విషయాన్నయినా త్వరితముగా అర్థం చేసుకోవడానికి మాతృభాష మించిన భాష మరొకటి లేదని కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, వెంకట రమేష్, ఫిజికల్ డైరెక్టర్ సాయి చంద్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు క్రీడా పోటీలు

**సూర్య కోరుట్ల**



సెప్టెంబర్ 2 నుండి బాల బాలికలకుమండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి గంగుల నరేశం తెలిపారు. గురువారం మండల విద్యాధికారి గంగుల నరేశం అధ్యక్షతన మండల స్థాయి క్రీడల నిర్వహణ గూర్చి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోరుట్లబాలుర పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రయివేట్, కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ తదితర పాఠశాలకి సంబంధించి సెప్టెంబర్ 2న అండర్ 14 మరియు 17 సంవత్సరాల బాలికలకు ఖోఖో,కబడ్డీ,వాలీబాల్ ,సెప్టెంబర్ 3 న అండర్ 14 , 17బాలురకు ఖోఖో,కబడ్డీ వాలీబాల్సెప్టెంబర్ 4నఅండర్ 14 , 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.అండర్ 14 బాలబాలికల వయస్సు 1-1-2011 లో లేదా ఆ తర్వాత అండర్ 17 బాల బాలికల వయస్సు 1-1-2008 సంవత్సరంలో ఆ తర్వాత జన్మించిన వారు అర్హులు అని తెలిపారు. ఈ క్రీడల్లో పాల్గొను విద్యార్థులు తప్పని సరిగా పాఠశాల నుండి పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రాన్ని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంతకం తోని తీసుకురావాలని సూచించారు. మిగతా వివరాల కోసంమండల కన్వీనర్ సుంచు అశోక్ ని సంప్రదిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో బాయ్స్ హై స్కూల్ అడ్లగట్ట శ్రీనివాస్,పీడీలు విజయ్, శ్రీనివాస్,మహిపాల్ రెడ్డి,గీత,శ్రీలతలు పాల్గొన్నారు.అశోక్: 9948765002విజయ్:9951518737మరిన్ని వివరాల కోసం ఈ సెల్ నెంబర్లలో సంప్రదించాలని ఎంఈఓ తెలిపారు.

## దోమల నివారణకు జాగ్రత్తలు వహించాలి

**సూర్య జగిత్యాల / సారంగాపూర్**



గ్రామాల్లోని ప్రజలు దోమల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామాల్లో గురువారం ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించారు. అలాగే రెండు గ్రామాల్లో మెడికల్ హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచిం చారు. నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణ చర్యలు తీసుకో వాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు,దోమల నివారణ తో నే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పెంబట్ల కోనాపూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి టెస్టులు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. సుమారు 100 మందికి మందులు పంపిణీ చేసి వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని శివకుమారి, సీనియర్ అధికారి కుద్దుస్, సూపర్వైజర్ కిషోర్, ఎం ఎం ఎల్ హెచ్ పి లు సుష్మ, సంపూర్ణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని ఆపాలని ఫిర్యాదు

**సూర్య,రాయికల్**



మండలంలోని మైతాపూర్ గ్రామంలోని కోరుట్ల వెళ్లే దారిలో ఇందిరమ్మ విగ్రహం వద్ద గల ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపట్టారని దానిని తొలగించాలని కోరుతూ గ్రామస్తులు డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని అట్టి ప్రభుత్వ భూమిలో గత 40 సంవత్సరాలుగా గ్రామంలోని అన్ని వర్గాలకు చెందిన గేదల మంద ఆవాసంగా ఉన్నదని కానీ ప్రస్తుతం అట్టి భూమిలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపట్టడంతో గేదెల మందకు స్థల కొరత ఏర్పడిందని,వెంటనే అధికారులు స్పందించి అట్టి అక్రమ నిర్మాణంను తొలగించి,గ్రామస్థులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో వివిధ కులాలకు చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 30 ఆగష్టు 2024 5


# సెప్టెంబర్ 30 లోపు సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

సెప్టెంబర్ 30 లోపు ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని తప్పని సరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మిల్లర్లను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో పెండింగ్ లో ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు. ఖరీఫ్ సీజన్ 2023-24 సంబంధించి బాకీ ఉన్న



సిఎంఆర్ రైతు డెలివరీ సెప్టెంబర్ 30 లోగా పూర్తి చేయాలని అన్నారు. సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సహకార రంగంలో ఉన్నత శిఖరాలు చేరుకున్న గోదావరి అర్బన్ బ్యాంక్..

**- పెద్దపల్లి బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్ కు రాష్ట్రస్థాయి అవార్డు.**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సహకార రంగంలో గోదావరి అర్బన్ బ్యాంకు ఉన్నత శిఖరాలు చేరుకొని ఎనలేని సేవలు అందిస్తుందని గోదావరి అర్బన్ బ్యాంక్ చైర్పర్సన్ రాజశ్రీ పాటిల్, ఎండి ధనంజయ్ తాంబేకర్ లు అన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో గోదావరి మల్టీ క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ 11వ వార్షికోత్సవ ముగింపు వేడుకలలో వారు పాల్గొని మాట్లాడుతూ సహకార రంగంలో గోదావరి అర్బన్ బ్యాంక్ అభివృద్ధి చెందుతూ వేలకోట్ల టర్నోవర్ తో ప్రజల మన్ననలు పొందిందని గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలతో పాటు సామాజిక కార్యక్రమాలు చేపడుతూ దేశవ్యాప్తంగా తమ శాఖలను విస్తరింపజేసి ఆర్థికంగా అభివృద్ధి చెందిందని అన్నారు. సొసైటీ వ్యవస్థాపకులు తాజా మాజీ ఎంపీ హేమంత్ పార్టీలు మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలలో బ్యాంక్ సేవలను అందిస్తామని తెలిపారు. అనంతరం విధులలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను పెద్దపల్లి జిల్లా గోదావరి అర్బన్ బ్యాంక్ మేనేజర్ కొమ్ము రమేష్ కు రాష్ట్రస్థాయి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాందేడ్ డిఐజి షహాజీ ఉమాష్ హాజరయ్యారు. పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ కొమ్ము రమేష్ కు రాష్ట్రస్థాయి అవార్డు దక్కడంతో బ్యాంకు డైరెక్టర్లు, ఉద్యోగులు అభినందనలు తెలిపారు.

## పశుగణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పశు గణన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.గురువారం 21వ అఖిల భారత పశుగణన కు సంబంధించిన పోస్టర్, కరపత్రాల ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని సెప్టెంబర్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన భారతదేశంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి దేశవ్యాప్తంగా పశుగణన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సరియైన పశుగణన సమాచార లభ్యత సరైన ప్రణాళికల తయారు చేయుటకు, సంక్షేమ కార్యక్రమాల రూపొందించుటకు, దానికి అనుగుణంగా నిధులు కేటాయించుటకు దిక్సూచి నిర్దేశించడానికి ఈ నివేదిక ఆధారమవుతుందని జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాలలో ఇంటింటికి సర్వే చేపడుతామని, దీనికోసం ఎన్యుమరేటర్లను సూపర్ వైజర్ లను నియమించి అవసరమైన శిక్షణ అందించామని, పశుగణన కార్యక్రమం పూర్తిగా ఆన్ లైన్ విధానంలో జరుగుతుందని అన్నారు.జిల్లాలోని రైతులు, పశు పోషకులు పెంపుడు జంతువుల యజమానులు పశు సంవర్ధక శాఖ సిబ్బంది వారి ఇంటిని సందర్శించిన సమయంలో సహకరించి సంబంధిత వివరాలు అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి శంకర్ ,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మా జీవనోపాధిని దెబ్బతీయొద్దు

**-రాష్ట్ర సర్కార్ కు ఆర్. ఎంపీ, పీఎంపీ ల వినతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

అనేక సంవత్సరాలుగా ఆర్. ఎంపీ, పీ. ఎంపీల వృత్తిలో కొనసాగుతూ.. ప్రజలకు ఆపద, అనారోగ్యం సమయాల్లో ప్రథమ చికిత్సలు చేస్తూ.. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న మాపై దాడులు నిర్వహిస్తూ వృత్తి కొనసాగించకుండా చర్యలు తీసుకోవడం సరైనది కాదని, ఇది మా జీవనోపాధిని దెబ్బతీయడమేనన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ప్రదర్శన కు వెళ్లే ముందు కమాన్ పూర్ ఆర్. ఎంపీ, పీ. ఎంపీలు గురువారం వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా ఈ వృత్తిని కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఉండడం జరుగుతుందన్నారు. అనూహ్య రీతిలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న మా వృత్తిని రూపు మాపే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎంపీ, పీ. ఎంపీ కమాన్ పూర్ మండల అసోసియేషన్ అధ్యక్షులు కొలిపాక శంకర్, ఉపాధ్యక్షులు తీగల మధునయ్య, ప్రధాన కార్యదర్శి బర్ల శ్రీనివాస్ తో పాటు సభ్యులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో సత్తా చాటిన ముస్కు నాగశ్రీ.

**- రెండవ స్థానం పొందిన నాగశ్రీ కి అభినందనల వెల్లువ.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిజి మంగళ శాసనములతో ప్రజా వికాస్ వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పెద్దపెల్లి జిల్లాలో ఇటీవల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో కాల్వ శ్రీరాంపుర్ మండలంలోని ఇప్పలపల్లి గ్రామ పరిధిలో గల క్రిసెంట్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఊషన్నపల్లి గ్రామానికి చెందిన ముస్కు అశోక్- సౌజన్య ల కూతురు ముస్కు నాగశ్రీ వ్యాసరచన పోటీల్లో పాల్గొని సత్తా చాటింది.ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 3 వందల మంది విద్యార్థులు పాల్గొనగా శ్రీ త్రిదండి చినజీయర్ స్వామిజి విడుదల చేసిన ఫలితాల్లో ముస్కు నాగశ్రీ 2 వ స్థానంలో నిలిచింది. ఇ%శీ%దుకు గాను ఈమెకు రూ 3 వేలు నగదు తో పాటు ప్రశంసా పత్రమును అందజేయనున్నారు.ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాలల అధినేత సయ్యద్ వజహతుల్ల ఆయాజ్,సి. ఇ.ఒ తహబిలాల్ లు అత్యంత ప్రతిభను కనబరచిన నాగశ్రీని ప్రశంసించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. అలాగే ప్రిన్సిపాల్ నసీర్ ఇంచార్జ్ జాఫర్ ,ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు తల్లిదండ్రు లు తోటి విద్యార్థులు అభినందించారు. సెప్టెంబర్ రెండవ తేదీన ముచ్చింతలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల అనంతరం అదే రోజు సాయంత్రం ఐదు గంటలకు ఫలితాలను వెల్లడించి జిల్లా స్థాయిలో ప్రతిభను కనబరిచిన వారికి శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామిజి చేతుల మీదుగా నగదు ప్రశంసా పత్రాన్ని బహుమతులు ఇవ్వడం జరుగుతుందని ప్రజా వికాస్ కోఆర్డినేటర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీలో జిల్లా స్థాయిలో రెండవ స్థానం సాధించిన ముస్కు నాగశ్రీని గ్రామస్తులు అభినందించారు.

## జేఎన్టీయూ కళాశాలలో క్రీడాకారులకు బహుమతుల పంపిణీ

**-పాల్గొన్న ఏసీపీ, ప్రిన్సిపాల్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఇండోర్ ఆటలైన షటిల్ బ్యాడ్మింటన్, క్యారమ్స్, చెస్ పోటీలను జరిపారు. గెలుపొందిన విద్యార్థులకు గురువారం జరిగిన కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి మడత. రమేష్, జగిత్యాల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బి.ప్రభాకర్, మంథని కళాశాలల ప్రిన్సిపాల్ డా. చెరుకు శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. షటిల్ పోటీల్లో సిహెచ్.వంశీ, జి.సహస్ర కు ప్రథమ బహుమతి, ఎ.అభిరామ్, పి.వశిష్టకు ద్వితీయ, క్యారమ్స్ లో జై.రోహిత్, జి.యశస్వీతకు ప్రథము, ఎం.గౌతమ్, ఎస్. వర్షితకు ద్వితీయ, చెస్ పోటీల్లో డి.అభిరామ్, సి.శ్రావణికి ప్రథమ, బి.శ్రీనివాస్, డి.నిఖితకు ద్వితీయ బహుమతులు దక్కాయి. ఈ కార్యక్రమంలో డీఈఈ సతీష్, ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు పింగళి కృష్ణారెడ్డి, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ పీఎంపీ వైద్యుల బైక్ ర్యాలీ...

**-కలెక్టరేట్ ముందు నిరసన**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

ఆర్.ఎం.పి అండ్ పీఎం పి లపై టి ఎస్ ఎం సి, ఐఎంఏ జిల్లా వైద్యశాఖ, దాడులకు నిరసనగా ఆర్ఎంపి అండ్ పి.ఎం.పి వైద్యులు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ నుండి అయ్యప్ప గుడి చౌరస్తా నుండి మసీదు మీదుగా కలెక్టరేట్ వరకు ఆర్ఎంపీ పీఎంపీ వైద్యులు బైక్ ర్యాలీ నిర్వహించి ఆర్.ఎం.పి పి.ఎం.పి ల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించే వరకు నిరసనలు కొనసాగిస్తామని అలాగే గ్రామాల్లో వైద్య సేవలు నిలిపివేస్తామని ఆర్ఎంపి పిఎంపీల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసమూర్తి తెలిపారు . గ్రామాల్లో ఏళ్లుగా కొనసాగిస్తున్న వృత్తిని అర్ధాంతంగా మూసివేయడం వలన ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు .దీనికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం పి, పి ఎంపి ల జిల్లా గౌరవ అధ్యక్షులు అజీజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి ఎస్ శంకర్, జిల్లా ప్రచార కార్యదర్శి రామగిరి శంకర్ , వివిధ మండలాల అధ్యక్షులు , కార్యదర్శులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేశారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్ టీవీ.సురేష్ బాబు జన్మదినం సందర్భంగా కలవచర్ల గ్రామానికి చెందిన మంథని సతీష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కాలు విరగడంతో పని చేసుకోక ఇబ్బంది పడుతున్నారు వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారికి నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా సభ్యులందరికీ సహకారంతో ఒక నిరుపేద కుటుంబానికి సహాయం చేయడం చాలా గొప్ప విషయమని ,సతీష్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ, అలాగే లయన్స్ క్లబ్ భవిష్యత్తులో సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణా రెడ్డి, అబ్బు కేశవ రెడ్డి,డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,బెల్లం జ్యోతి శ్రీనివాస్,దొడ్ల శ్రీనివాస్ , కాటం సత్యం ,శివ తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ లో ఘనంగా జయహో ఖేల్ భారత్.... జయహో ధ్యాన్ చంద్

**సూర్య కొత్తపల్లి**



భారత హాకీ అనగానే అందరికి గుర్తుకొచ్చేది మేజర్ ధ్యాన్చంద్ అని... వారు చేసిన సేవలు చాలా చారిత్రాత్మకమైనవని, గొప్పనైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు .స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో జాతీయ క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకగా నిర్వహించినటువంటి జయహో ఖేల్ బారత్....జయహో ధ్యాన్ చంద్ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరైనారు. అంతకుముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి ధ్యాన్చంద్ చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరించుకొని కొనియాడారు.భారతదేశ క్రీడారంగానికి వారు చేసిన కృషి ప్రత్యేకంగా హాకీ క్రీడకు ప్రాచుర్యం తేవడంలో కీలక పాత్ర పోషించి హాకీ క్రీడకు నిర్వచనంగా మారారని వారు చెప్పారు. వారి అకుంఠిత దీక్షతో భారతహాకి ఎన్నో మైలు రాయిలు దాటిందని ప్రత్యేకంగా హాకీ క్రీడకు వన్నె తేవడంలో కీలకంగా వ్యవహరించారని మరియు వివిధ స్థాయిలలో భారతదేశ కీర్తి ప్రతిష్ఠలను రెట్టింపు చేశారని గుర్తు చేశారు.తనదైన శైలిలో, పోరాట పటిమతో చాలా కృషి చేసి వరుసగా మూడు బంగారు పతకాలను కైవసం చేసుకొని చరిత్ర సృష్టించారని హర్షం వ్యక్తం చేస్తూ అతితక్కువ సమయంలోనే భారత క్రీడారంగానికి దిక్సూచిగా మారి అఖండ విజయాలను నమోదు చేశారని గుర్తు చేశారు. నేటికి వారి క్రీడా విధానాలను, పద్ధతులను చాలా దేశాల్లో ఆచరిస్తుంటారని మరియు మన దేశంలో వారిని చాలా ఆదర్శంగా తీసుకుంటారని కొనియాడారు.ఇటీవల కాలంలో నిర్వహింపబడిన ఒలంపిక్స్లో భారత క్రీడాకారులు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తి స్ఫూర్తిని నింపిందని, ప్రేరేపించినదని చెప్పారు. ధ్యాన్చంద్ సేవలను గౌరవిస్తు వారు అందించిన విజయాలకు గౌరవంగా కేంద్ర ప్రభుత్వం వారి గౌరవార్థమై వారి పేరు మీద క్రీడాకారులకు అవార్డులను ప్రదానం చేస్తున్నారని చెప్పారు. ప్రతి ఒక్కరు వారు చూపిన మార్గాన్ని అనుసరించాలని తెలుపబడినటువంటి మార్గదర్శకాలను పాటించి ఘనవిజయాలను నమోదు చేయాలని, చరిత్రను తిరగరాయాలని కోరారు.వేడుకలలో భాగంగా విద్యార్థులను వివిధ విభాగాలుగా విభజించి వివిధ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించారు. ఫుట్బాల్, వాలిబాల్, త్రోబాల్, కబడ్డి, ఖోఖో, టెన్నికాయిట్, బాస్కెట్బాల్ తదితర క్రీడా పోటీల ను నిర్వహించారు. చాలా మంది విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఆదర్శంగా నిలవడమే కాకుండా విజేతలుగా నిలిచారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న, పోటీల నిర్వహణకు బాధ్యతలను నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు. ప్రత్యేకంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి క్రీడా జ్యోతి, విద్యార్థులు ప్రదర్శించిన మార్ఫాస్ట్ చాలా స్ఫూర్తినింపాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## చింతకుంట ఉన్నత పాఠశాలలో బంగారు వెండి రజిత పథకాల బహూకరణ

**సూర్య కొత్తపల్లి**



జాతీయ క్రీడ దినోత్సవం అయినటువంటి ధ్యాన్చంద్ జన్మదిన పురస్కరించుకొని కొత్తపెల్లి మండలం చింతకుంట ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు వివిధ క్రీడలలో ఆటల పోటీ నిర్వహించి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతి కింద బంగారు పతకము తృతీయ స్థానంలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు కాంస్యపతకాలతో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఆండాళ్ మేడం చేతుల మీదుగా స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మాస్టారు అంతటిపుల శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థిని విద్యార్థులకు 15 అంశాలలో బహుకరించారు .ఈసమావేశంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యంగా భావిస్తూ ఆటల్లో ప్రతి ఒక్కరూ రాణించాలని దాని వల్ల శక్తి సామర్థ్యాలు పెరగడమే కాకుండా మానసిక వికాసానికి తోడ్పడుతుందన్నారు. ఈనాటి కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రజిత సదయ్య వినోద్ జగదీశ్వర చారి నలమాచి చంద్రశేఖర్ ప్రతిభ , 320 మంది విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి పోలీసుల తనిఖీలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని లాడ్జీలు, బస్టాండ్ ఇతర ప్రాంతాలను బుధవారం అర్ధరాత్రి తర్వాత పోలీ సులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హుజురా బాద్ బస్టాండ్ లో తనిఖీలు నిర్వహించి బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులను ఎందుకు రాత్రి ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని పలు లాడ్జిలకు వెళ్లి రిజిస్టర్లు తనిఖీ చేయడమే కాకుండా రూములను తనిఖీ చేశారు. పట్టణంలో ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలు జరగకుండా ఉండేందుకు తనిఖీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట హుజురాబాద్ ఎస్ఐ యూనస్ అలీ, సిబ్బంది పాల్గొన్నారు.



## క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



శారీరక, మానసిక ప్రయోజనాలు కలిగిన క్రీడలకు ప్రతి ఒక్కరు ప్రోత్సాహం ఇవ్వాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ లు అన్నారు. గురువారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో స్టంప్స్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు క్రీడాకారులతో క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్, ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎండి. ముజాహిద్ హుస్సేన్, ఎండి. మక్బూల్ హుస్సేన్, మురాద్ హుస్సేన్, ఎండి. ముష్కు, కాంగ్రెస్ నాయకులు కాజీపేట శ్రీనివాస్, సుగుణాకర్ రెడ్డి, కొల్లూరి కిరణ్ కుమార్, ఖాలీద్ హుస్సేన్, అలీమ్, మిడిదొడ్డి శ్రీనివాస్, ఎండి. అప్సర్, మిడిదొడ్డి రాజు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ప్రభుత్వ విప్

**సూర్య ధర్మపురి**



పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గురువారం మండల నాయకులు, అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని గదులు, మెడిసిన్స్, బెడ్స్, వైద్య సదుపాయాలు వంటి తదితర వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్య సేవలపై రోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ పరంగా కొంత వైద్య పరికరాల అవసరం ఉందని, వైద్య సిబ్బంది కూడా తక్కువ ఉన్నారని అన్నారు. బెడ్ల సంఖ్య కూడా పెంచాలని నా దృష్టికి రావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు కూడా ఎప్పటికపుడు పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ఆసుపత్రికి అదనంగా కొంత వైద్య సిబ్బందిని కూడా నియమించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. మాత శిశు ఆసుపత్రి కూడా త్వరలోనే ప్రారంభించే విధంగా చొరవ చూపుతామని, వైద్య పరమైన ఎటువంటి సహకారం కావాలన్నా అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మెడిసిన్స్ కూడా అందుబాటులో ఉంచాలని, వైద్య సేవలు అందించే విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగనబట్ల దినేష్, ఉపాధ్యక్షులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సీపతి సత్యనారాయణ, సుముఖ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదుకు కృషి చేయాలి

**- బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహరాజు**

**సూర్య, ఇల్లందకుంట**



బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా కార్యదర్శి నరసింహరాజు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదును ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి బూత్ లో 200 పైచిలుకు సభ్యత్వాలు చేయించాలని కార్యకర్తలకు సూచించారు. ఇప్పటికే ప్రపంచంలో 11 కోట్ల సభ్యత్వాలతో బిజెపి ప్రపంచంలోనే పెద్ద రాజకీయ పార్టీగా ఉన్నదని, రాబోయే రోజుల్లో పాత రికార్డును తిరగరాసే విధంగా కార్యకర్తలు సభ్యత్వ నమోదు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నాడని కొనియాడారు. , ఇల్లందకుంట మండలంలో అన్ని పార్టీల కంటే బిజెపికి ఎక్కువ ఓట్లు వచ్చాయని, ఓట్లు వేసిన వారందరిని కలిసి బిజెపి సభ్యత్వం తీసుకునే విధంగా ప్రయత్నించాలని అన్నారు. మండలంలోని బూత్ స్థాయి నాయకుల నుండి మండల స్థాయి నాయకుల వరకు ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహరాజు, మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, ఉప్పుల రమేశ్,గురుకుంట్ల సాంబయ్య,ఆరెళ్ళి శ్రీనివాస్, ఎండి షఫీ ఖాన్, బొమ్మాడి శ్రీధర్ రెడ్డి,మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు,తడిగొప్పుల రమేశ్, మురహారీ గోపాల్,ముదుపు బాపు రెడ్డి, జంగం సమ్మయ్య, చదువు సాయిరెడ్డి, ఇంగ్లే రమేశ్, కొత్త శ్రీనివాస్, పల్కల కృష్ణా రెడ్డి, తుపాకుల సతీష్, నాతాడి భాస్కర్ రెడ్డి, తొకల సతీష్ రెడ్డి, తొడేటి హరీష్, చిట్ల తిరుపతి, మేకల మురళీ,నరెడ్ల అనిల్,పుట్ట శ్రీకాంత్, సధాకర్ రెడ్డి, బక్కతట్ల రాకేష్, సాంబయ్య, సంజీవ్, రమణా చారి, స్వామి దాసు,శ్రీనివాస్, రాజమల్లు, శీలం సాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలి

**-సిఐ జి. తిరుమల్ గౌడ్**

**సూర్య, హుజురాబాద్:**




విద్యార్థులు విద్యాభ్యాస సమయంలో చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని హుజురాబాద్ టౌన్ సీఐ జి. తిరుమల్ గౌడ్ అన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులు 1కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాజ్యోతి ప్రారంభించి పరుగులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రీడాకారుడు ధ్యాన్ చందు జయంతిని పురస్కరించుకుని ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. హాకీ క్రీడకు ధ్యాన్ చంద్ చేసిన సేవ మరువలేనిదని అన్నారు. శారీరక దృఢత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకొని విద్యాసంస్థలు క్రీడలను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ గీతా షాజు, డైరెక్టర్స్ షాజు తామస్, గండ్ర సుధాకర్ రెడ్డి, నూకల శ్రీనివాస రావు, వ్యాయామ ఉపాధ్యాయులు కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య, అధ్యక్షులు గోవర్ధన్, క్రీడాకారులు భూసారపు శంకర్, కమలాకర్ గౌడ్, కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, శిల్పి శ్రీనివాస్, మథిన్, సభ్యులు పాల్గొన్నారు.

## చికెన్ మటన్ షాప్ల యజమానులతో సమావేశం

**- పరిశుభ్రత పాటించని షాపు యజమానులకు జరిమానా తప్పదు**

**సూర్య శంకరపట్నం**



మండల కేంద్రంలోని చికెన్ మటన్ షాప్ల యజమానులతో గురువారం నాడు కేశవపట్నంగ్రామపంచాయతీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో యజమానులతో మాట్లాడుతూ చికెన్ మటన్ షాపుల లో వాటి వ్యర్థాలను మండల కేంద్రంలో వాగులో వేయడం వల్ల అవి కాస్తా కొట్టుకుపోయి. మండల పరిధిలోని ముత్తారం గ్రామంలోని చెరువులో ఆ వ్యర్థ పదార్థాలు కలిసి చెరువు కలుషితం అవుతుందని గ్రామంలో మంచినీరు తాగలేని పరిస్థితి ఎదుర్కొంటుందని ముత్తారం గ్రామానికి చెందిన గ్రామస్తులు ఇటీవల కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.ఈ సమావేశం నిర్వహించి షాప్ యజమా నులతో వ్యర్థ పదార్థాలను వాగులో వెయ్యరాదని వేచినచో తగిన జరిమా నా విధిస్తామని, షాప్ యజమానులకు అవగాహన కల్పించారు. ప్రతి షాప్ ప్రతిరోజు సాయంత్రం ఈ వ్యర్థ పదార్థాలు సేకరణకు గ్రామపం చాయతీ డాక్టర్ అందుబాటులో ఉందని చెత్త టాక్టర్లోనే ఈ వ్యర్థ పదార్థాలు వేసి గ్రామ పరిశుభ్రతకు పాటుపడాలని గ్రామపంచాయతీ కార్యదర్శులు నరసయ్యను షాప్ యజమాలను కోరారు. ఈ సమావేశంలో ఎంపీఓ ప్రభాకర్, మండల కేంద్రంలో చికెన్ మటన్ షాపుల యజమానులు గ్రామ కార్యదర్శి, నరసయ్య పాల్గొన్నారు.

# ఇంట్లో బిడ్డగా పనిచేస్తున్నా

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



తాను ఎన్నికల సమయంలో తనను గెలిపిస్తే మీ ఇంట్లో బిడ్డగా పని చేస్తా అని చెప్పిన, చెప్పిన మాట మేరకు తాను మీ బిడ్డగా పని చేస్తున్న, ఇక ముందు కూడా అలాగే పని చేస్తా అని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ లో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసిన వారికి ఎలాంటి పక్షపాతం లేకుండా తాము సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. అందుకు నిదర్శనమే ఈ చెక్కుల పంపిణి అన్నారు. నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చిన తనకు చెప్తే పరిష్కరిస్తానని అన్నారు. తమ ప్రభుత్వం పేదల కోసమే ఏర్పడిందని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన 156 మంది లబ్ధిదారులకు రూ. 33 లక్షల 82 వేల విలువగల చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు. తాను నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు. ఒకే కుటుంబంలో నాలుగు చెక్కులు బోయినిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణిలో ఒకే కుటుంబానికి నాలుగు చెక్కులు పంపిణి చేశారు. మన్వాడ గ్రామానికి చెందిన పొత్తురి మల్లయ్యకు రెండు, అతని భార్య నర్సవ్వ కు రెండు చెక్కులు వచ్చాయి. కాంగ్రెస్ పాలనలో తన కుటుంబానికి మేలు జరిగిందని, తమను ఆర్థికంగా ఆదుకున్నారని భార్యభర్తలు సంతోషం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రజపాలనకు నిదర్శనం ఇదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల ,తాసిల్దార్ పుష్పలత, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, సెస్ డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్ ,మాజి ఎంపిపి పర్లపల్లి వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు మండల రమణారెడ్డి , మాజీ ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆయుర్వేద వైద్య శిబిరం విజయవంతం

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలోని పెద్దలింగపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పెద్ద లింగాపూర్ ఆయుర్వేదిక్ కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా విజయవంతం అయింది.ఈ శిబిరంలో ప్రజలకు వైద్యులు పరీక్షలు నిర్వహించి,మోకాళ్లు,మెడ తదితర నొప్పులకు ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. మందుల వాడకం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని వైద్యాధికారిణి కల్యాణి తెలిపారు.అదే విధంగా వృద్ధాప్య వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించారు.జిల్లా ప్రోగ్రాం అధికారి నీరటి తిరుపతి, ఫార్మాసిస్టూ అనీల్,యస్.ఎన్.ఓశారద,పంచాయతీ కార్యదర్శి మొగిలి తిరుపతి,ఆశ కార్యకర్తలు జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మీ సేవా దరఖాస్తులు గడువులోగా పరిష్కరించాలి

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



మీ సేవా ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సిరిసిల్ల,తంగళ్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డ్స్, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు. దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయిందని, ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకొని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు. రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో పెట్టవద్దని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల/తంగళ్లపల్లి తహసీల్దార్లు ఎండీ షరీఫ్ మొహియొద్దీన్, జయంత్ పాల్గొన్నారు.

## మీ సేవా దరఖాస్తులు గడువులోగా పరిష్కరించాలి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్లపల్లిలోని తహసీల్దార్ కార్యాలయాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రికార్డ్స్,సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు.రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన రైతులతో మాట్లాడారు.దరఖాస్తు చేసుకుని ఎన్ని రోజులు అయిందని,ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని అడిగి తెలుసుకొని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది సమయ పాలన పాటించాలని సూచించారు.రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో పెట్టవద్దని, ఎప్పటకప్పుడు పరిష్కరించాలని,మీసేవ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు.తనిఖీల్లో తహసిల్దార్ జయంత్,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు వసూలు చేసి మోసానికి పాల్పడ్డ వ్యక్తిపై కేసు నమోదు

**- సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని వారి వద్ద డబ్బులు వసూలు చేసి చీటింగ్‌కి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ రిమాండ్ కి తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సిఐ కృష్ణ వెల్లడించారు. సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామానికి చెందిన తుమ్మ విజయ్ కుమార్(28) అనే వ్యక్తి సిరిసిల్ల లోని సాయినగర్ కు చెందిన బుట్టం పద్మ అనే మహిళ తల్లిదండ్రులకు సంబంధించిన భూమిలో బోరు వేయడానికి అధికారులతో మాట్లాడుతానని డబ్బులు తీసుకున్నాడని సిఐ తెలిపారు. తర్వాత బోర్ వేయకపోగా తీసుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని అడిగితే వారిపై ఎస్సీ /ఎస్టీ పెడతానని,చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డాడని సిఐ వివరించారు. డబ్బులు వసూలు చేసిన తుమ్మ విజయ్ పై బాధితురాలు పద్మ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి తుమ్మ విజయ్ ని రిమాండ్ తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. పెద్దూర్ కి చెందిన తుమ్మ విజయ్ అనే వ్యక్తి ప్రజల అవసరాలు ఆసరాగా చేసుకుని,తనకు ప్రభుత్వ అధికారులు తెలుసని,వారితో ఏమైనా పనులు ఉంటే చేసి పెడుతానని నమ్మించి ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నాడన్నారు. ప్రజల వద్ద డబ్బులు తీసుకొని పనిచేయకుండా ఉంటూ, తిరిగి డబ్బులు అడిగితే నేను ఎస్సీ అని,ఎస్సీ/ఎస్టి కేసు పెడతానని, ఇచ్చిన డబ్బులు అడుగుతే చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ ప్రజలను భయపెడుతున్నాడని సీఐ వెల్లడించారు. విజయ్‌కి సంబంధించిన బాధితులు ఎవరైనా ఉంటే సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయలని ఆయన సూచించారు.

## విద్యార్థులకు లైంగిక నేరాలపై పోలీసులు అవగహన

**సూర్య, ఇల్లంతకుంట**



మండల కేంద్రంలోని కేరళ మోడల్ స్కూల్, రేపాక, అనంతారం గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోని విద్యార్థిని,విద్యార్థులకు చిన్న పిల్లలపై జరిగే లైంగిక నేరాలపై ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ గురువారం అవగాహన కల్పించారు.అ గ్రామాల్లోని స్కూల్ ప్రాంగణాల్లో వేర్వేరు సమయాల్లో ఏర్పాటు చేసిన విద్యార్థులకు ఎస్సై విద్యార్థులకు బ్యాడ్ టచ్ ,గుడ్ టచ్ ల పై అవగాహన కల్పిస్తూ వివరించారు.ఎవరైన తెలియని వ్యక్తులు ఇబ్బంది పెట్టడం, ఎవరైనా లైంగీకంగా ఇబ్బంది పెడితే 100 డయల్, 1098 ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారి వివారాలు గొప్యంగా వుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీస్ విధులను ఆటంకపరిచిన ఐదుగురు వ్యక్తుల అరెస్ట్

**- సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



పోలీసుల విధులను ఆటంకపరచిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి వెల్లడించారు. ఇల్లంతకుంట మండలం అరేపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా డి.జే నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారన్న ఫిర్యాదు మేరకు సంఘటన స్థలానికి వెళ్లిన పోలీస్ అధికారుల విధులకు ఐదుగురు వ్యక్తులు ఆటంకం కలిగించారని పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించారని డి.ఎస్.పి తెలిపారు. ఈనెల 23న ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని అరెపల్లి గ్రామంలో అనుమతి లేకుండా డి.జే నడుపుతూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారన్న సమాచారం మేరకు పెట్రోలింగ్ విధులలో ఉన్న ఏ. ఎస్.ఐ సతీష్ కుమార్,బ్లూ కోల్ట్ సిబ్బందిని తీసుకొని అరెపల్లి గ్రామం వెళ్లి డీజే ఆపమని కోరాడన్నారు. అయితే ఆరెపల్లి గ్రామానికి చెందిన బుర్ర సూర్య గౌడ్,బుర్ర స్వామి ,చరణ్ లు, సిరికొండ గ్రామానికి చెందిన నీలం మహిపాల్ యాదవ్, రేపాక కు చెందిన పోతుగంటి సంజయ్ లు పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించారని డీజే ని ఆపబోము ఏం చేసుకుంటావో చేసుకోమని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని డిఎస్పీ తెలిపారు. డ్యూటీ లో ఉన్న సిబ్బందితో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ ఇక్కడి నుండి వెళ్లిపోండి అంటూ ఏ.ఎస్.ఐ తోపాటు సిబ్బందిని నెట్టి వేశారని డి.ఎస్.పి వెల్లడించారు.ఈ సంఘటనపై ఏఎస్ఐ సతీష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన సూర్య, స్వామి, చరణ్, మహిపాల్, సంజయ్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించామన్నారు.నిబంధనలకు విరుద్ధంగా బిజెపి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన కేశనపల్లి గ్రామానికి చెందిన చిట్యాల హరీష్ పై కేసు నమోదు చేసి డి.జే సీజ్ చేయడం జరిగిందని డిఎస్పీ తెలిపారు. పోలీస్ విధులకు ఆటంకం కలిగించినా,విధులలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించిన కఠిన చర్యలు తప్పవని డిఎస్పీ ఈ సందర్భంగా డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

### అభాగ్యులకు అండగా
## ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

**సూర్య కోనరావుపేట**



అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి నిలిచిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. గురువారం కోనరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 6 గురికి సీఎం సహాయ నిధి నుంచి సుమారు 2.74 లక్షల విలువైన 6 చెక్కులను స్థానిక నాయకులు బాధితులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో సీఎం సహాయనిధి పేదలను ఆపద్బాంధవులా ఆదుకుంటుందన్నారు. పేదప్రజలను ఆర్థికంగా అదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలుచేస్తుందన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు సీఎం రీలిఫ్ ఫండ్ అసరాగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు,మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషాకు బాధితులు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్,మండల ఉపాధ్యాక్షులు వెంగలి వెంకటేష్ గౌడ్,భాస్కర్ రావు,గ్రామశాఖ అధ్యక్షులు అతికం శ్రీనివాస్ గౌడ్,పేంతల శ్రీనివాస్, మ్యాకల స్వామి,నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి, అప్పాల నాగభూషణం,మానుక సత్యం,నరేష్ నాయక్,అసరి అంజయ్య, జగిడి బాపురెడ్డి, వెలిశాల శ్రీను,అజీమ్,నక్క పర్శరాములు, హరీష్, రాజేశం,జానీ, లవన్, ప్రశాంత్, శ్రీను తిరుపతి, స్వామి,మహేందర్ రావు పాల్గొన్నారు.

## జిల్లాలో మహిళలకు కోళ్ల పంపిణీ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్, కోనరావుపేట, తంగళ్లపల్లి, వేములవాడ రూరల్, బోయినపల్లి, గంభీరావుపేట, చందుర్తి మండలాల్లో గురువారం 5500 సోనాలి బ్రీడ్ కోళ్లు పంపిణీ చేశామని డీఆర్డీఓ శేషాద్రి తెలిపారు. ఇందిరా మహిళ శక్తి కార్యక్రమం కింద ఆయా మండలాల్లో 80 మంది మహిళల ఆర్థిక స్వావలంబనలో భాగంగా వారు పెంచుకునే స్థలాన్ని పరిగణనలోకి తీసుకుని ఒక్కొకరికి 35 నుంచి 50 కోళ్లు పంపిణీ చేశామని తెలిపారు.అనంతరం డీఆర్డీఓ మాట్లాడారు. పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని, కోళ్లను జాగ్రత్తగా పెంచి ఆర్థికంగా వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఇక్కడ అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, డీపీఎంలు పద్మయ్య, సుధారాణి, ఏపీఎంలు పాల్గొన్నారు.

### క్రమశిక్షణ, అంకితభావంతో

# విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - కరీంనగర్ క్రీడా పాఠశాలలో యోగ కేంద్రంస్థలం పరిశీలన**

**- సౌకర్యాల కల్పనకు అధికారులకు ఆదేశాలు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

క్రమశిక్షణ, అంకితభావంతో విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కరీంనగర్ క్రీడా పాఠశాలలో యోగ కేంద్రం ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్థలాన్ని పరిశీలించారు. కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాంతీయ క్రీడా పాఠశాలలో సౌకర్యాల కల్పన, వసతులపై అధికారులు, సిబ్బందితో గురువారం కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పాఠశాలలో ఎక్కువ నిడివి గల టీవీని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతివారం రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారుల



విజయగాథను, చరిత్రను తెలిపే చిత్రాలను ప్రదర్శించాలన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో విజయం సాధించాలన్న పట్టుదల పెరుగుతుందని తెలిపారు. వివిధ రకాల క్రీడలను, క్రీడాకారులను గురించి ప్రచురితమైన పుస్తకాలను పిల్లలకు చదివేందుకు అందుబాటులో ఉంచాలన్నారు. క్రీడా పాఠశాల విద్యార్థులకు ప్రతిరోజూ రాగిదావ, బెల్లం తో పాటు విటమిన్ సి మాత్రలు ఇవ్వాలన్నారు. పాఠశాల ఆవరణలో హెర్బల్ సంబంధిత మొక్కలు నాటి సంరక్షించాలని, క్రీడాకారులకు ఈ మొక్కలు ఉపయోగపడతాయని తెలిపారు. పాఠశాల గోడలపై క్రీడా సంబంధిత చిత్రాలు వేయించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో క్రీడావిజేతల వివరాలతో కూడిన గ్యాలరీని ఏర్పాటు చేయాలన్నారు. యోగా కేంద్రం ఏర్పాటుకు వసతిగృహం పై అంతస్తును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పెయ్, ఆర్డిఓ మహేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, ప్రిన్సిపల్ లీలాప్రసాద్ పాల్గొన్నారు.

# ఏకకాలంలో రుణ మాఫీ చేయాలి..

**- రూ 7.500 చొప్పున రైతు భరోసా చెల్లించాలి..**

**- అఖిలపక్ష రైతుల ధర్నా.**

**సూర్య మెట్పల్లి:-**

షరతులు లేకుండా రైతులందరికీ ఏకకాలంలో రుణ మాఫీ చేయాలని ఎకరానికి 7.500 చొప్పున రైతు భరోసా అందజేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష రైతు లు మహాధర్నా కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నుండి ర్యాలీ నిర్వహించిన రైతులు పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ధర్నా చేపట్టారు. దొడ్డు, సన్నపు వడ్లకు 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రైతులను విస్మరించిన ఏ ప్రభుత్వాలు నిలవలేదని ఏకకాలంలో రుణ మాఫీ చేయకపోతే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని రుణ మాఫీ జరగకపోతే అసెంబ్లీ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఆర్డీఓ వచ్చి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. సుమారు రెండు గంటల పాటు నిర్వహించిన ధర్నా తో ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచి పోయాయి.డిఎస్పీ ఉమా మహేశ్వర రావు ఆద్వర్యంలో సీ ఐ నిరంజన్ రెడ్డి, ఎస్సై లు చిరంజీవి, రాజ్ కుమార్, కిరణ్ కుమార్, అనిల్ ల ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాలను దారి మళ్లించారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష రైతు నాయకులు గురిజెల నారాయణ రెడ్డి, మామిడి నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దోనికేల నవీన్, తోట ప్రసాద్, లోలపు అనిల్, బురుగు గంగారెడ్డి, తిరుపతి రెడ్డి, మోహన్ రెడ్డి, ఆకుల ప్రవీణ్ ఆయా మండలాల రైతులు పాల్గొన్నారు.



# బాలల సంరక్షణ కార్యక్రమాలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష - మిషన్ వాత్సల్య పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో బాలల సంరక్షణ కార్యక్రమాలను కటట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం మిషన్ వాత్సల్య కార్యక్రమ అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబం ధిత మహిళా శిశు దివ్యంగా సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని వివిధ సిసిఐ లలో 6వ తరగతి చదువుతున్న పిల్లలందరినీ ఎంపిక చేసి రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించాలని కలెక్టర్



ఆదేశించారు. జిల్లాలో ఉన్న అనాథ పిల్లలు, సెమీ ఆర్ఫన్ పిల్లలో స్పాన్సర్షిప్ కు అర్హులైన పిల్లలను గుర్తించి వారి వివరాలు సేకరించాలని ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ బాల్య వివాహాలు జరగకుండా సంబంధిత అధికారులు సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ చట్ట వ్యతిరేక దత్తతలు జరగకుండా సంబంధిత ప్రకృతి ఆసుపత్రి సూప రింటెండెంట్ లతో సమన్వయం చేసుకో వాలని, గ్రామీణ బాల ల పరిరక్షణ కమిటీలకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. బాల ల పై జరిగే లైంగిక దాడులను నివారించే ందుకు సంబంధిత వ్యవస్థ లతో సమ యం చేసుకుని పని చేయాలని ఆదేశిం చారు. ఈ సమా వేశంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కమలాకర్, మిషన్ వాత్సల్య స్కీమ్ సిబ్బంది సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

### నిషేధిత గంజాయి రవాణా, సరఫరా, విక్రయించే వారి పై కూడా

# కేసులు నమోదు చేసి పిడి యాక్ట్ అమలు చేయండి

**-సైబర్ క్రైమ్ బాదితులకు త్వరగా న్యాయం జరిగేలా చూడండి -రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**సూర్య-గోదావరిఖని:**



మాదకద్రవ్యాలతో పాటు నిషేధిత గంజాయి రవాణా, సరఫరా, విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేసి అవసరమైతే ప్రివెంటివ్ డిటెన్షన్ (పీడి) యాక్ట్ అమలు చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు గురువారం ఇక్కడి కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల సబ్ డివిజన్ ఏసీపీ, సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో విచారణలో ఉన్న కేసులు, గ్రేవ్ అండర్ ఇన్వెస్టిగేషన్, లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, మహిళలపై జరిగిన నేరాల కేసులు, పోక్సో కేసులు, నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ పదార్థాల చట్టం కేసులపై సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విచారణలో ఉన్న కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని, పోక్సో, ఎస్సీ, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని చెప్పారు. ప్రతి కేసును పూర్తిస్థాయిలో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేయాలని, విచారణ సమయంలో పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తు చేయాలని, తద్వారా చట్టపరిధిలో నిందితులకు కఠినంఎైన శిక్షలు పడుతాయని అన్నారు. ఇన్వెస్టిగేషన్, ప్రాసిక్యూషన్ లా అండ్ ఆర్డర్ లాగా విభజించి నెల వారి ప్రణాళిక ముందుగానే తయారు చేసుకొని ఒక ప్రణాళిక ప్రకారం విధులు నిర్వహించాలని సీపీ ఆదేశించారు. బ్లూ క్లోట్స్, పెట్రోల్ కార్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్ సమయంలో పెట్రో కార్ లైటింగ్ బ్లీంకర్స్, సైరన్ ఉపయోగించాలని, క్యూఆర్టీ సిబ్బందితో పోలీస్ రోబో డ్రెస్ తో స్కూల్స్, కాలేజీలు, పబ్లిక్ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో, ముఖ్యమైన ప్రధాన కూడళ్ళు, ప్రధాన రహదారుల పై క్యూఆర్టి టీం లతో విజిబుల్ పోలింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రజలు ఆపదలో ఉపయోగించే డయల్ -100 కాల్స్ పట్ల తక్షణమే నిర్ణీత సమయంలో స్పందించాలని, ఏలాంటి ఆలస్యం చేయకుండా సిబ్బంది, అధికారులు సంఘటన స్థలానికి చేరి సమస్యలను పుష్కరించాలని చెప్పారు. ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు అయ్యే విధంగా చూడాలని, ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల చేతుల్లో మోసపోయే బాధితులకు సాధ్యమైనంత త్వరగా బాధితుల ఖాతాలోకి తిరిగి డబ్బు చేరేవిధంగా కృషి చేయాలని, అందుకు సంభందించిన అన్ని శాఖలు సమన్వయంతో పని పనిచేయాలని ఆదేశించారు. గ్యాంబ్లింగ్, గుట్కా, గంజాయి, పేకాట లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి స్టేషన్ హౌస్ అధికారిపై ఉంటుందని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశ ంలో మంచిర్యాల డీసీపీ భాస్కర్, కమిషనరేట్ అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, మంచిరాల ఏసిపి ఆర్.ప్రకాష్, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సిసి అర్బీ ఇన్స్పెక్టర్ బుద్దె స్వామి, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ ఎస్.ప్రమోద్ రావు, మంచిర్యాల సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, పాల్గొన్నారు.

# గుడ్ టచ్, బ్యాడ్ టచ్, పాక్సో యాక్ట్ లపై అవగాహన కలిగి ఉండాలి

**- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి**

**సూర్య వేములవాడ**




వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లి వద్ద గల నిర్మలా ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, సోషల్ మీడియా,సైబర్ క్రైమ్ ల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోలే తప్ప అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు పాక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పొక్సో పై చైతన్యం" పేరుతో జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలో, కలశాలలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాలో వరకు 65 పాఠశాలలు, కళాశాలలో పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారికి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని, తద్వారా తమ విలువైన జీవితం అంతా జైల్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చిన్నారులు తమకు ఇంట్లో,పాఠశాలలో,వీధుల్లో పొరుగువారితో ఎదురయ్యే రకరకాల వేధింపులు, అసభ్య ప్రవర్తన,గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి నిర్భయంగా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని ,నిర్భయంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకున్నాప్పుడే మరింత భద్రత కల్పించగలువుతామని, మహిళలు,విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజాం, షీటీం ఏఏ ఎస్ఐ ప్రమీల, షీటీం సిబ్బంది రమాదేవి, ప్రియాంక, మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా ఐసిపిఎస్ సిబ్బంది సఖి సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై పోలీసుల ఆకస్మిక దాడులు

**-27 లీటర్ ల గుడుంబా స్వాధీనం -133 లీటర్ల బెల్లపు పాకం నేలమట్టం. -17 కేసులలో 19 మందిపై కేసులు నమోదు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ గుడుంబా తయారి స్థావరాలపై గురువారం ఉదయం పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక టీమ్ లుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏక కాలంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. జిల్లాలోని మారుమూల గ్రామాలు తండాలలో గుడుంబా తయారీదారులపై జరిగిన దాడులలో 27 లీటర్ల నిషేధిత కుటుంబాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా గుడుంబా తయారీకి ఉపయోగించే 133 లీటర్ల బెల్లపు పాకాన్ని నేలమట్టం చేయడంతో పాటు 17 కేసులలో 19 మంది పై కేసులు నమోదు చేసి నట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. ఈ దాడులలో పెద్దూరు గ్రామానికి చెందిన భాస్కర్ నాయక్(40), సేవాలాల్ తండాకు చెందిన లకావత్ దేవయ్య(50), మొర్రాపూర్ గ్రామానికి చెందిన బాదావత్ మౌలి(52), నూకలమర్రి గ్రామానికి చెందిన గగులోతు మహేష్(34), కిష్టనాయక్ తండాకు చెందిన భూక్య రమేష్(32), బుగ్గ రాజేశ్వర తండాకు చెందిన బాదావత్ లత(35),



రంగంపేట గ్రామానికి చెందిన భూక్య తిరుపతి(37), భూక్యా నరహరి(41), భూక్య అనసూయ, మాలోతు జవహర్లాల్(50), మాలోతు నీలా(45), లింగంపేట తండాకు చెందిన భూక్య దేవవ్వ, లింగన్నపేట తండా కు చెందిన భూక్యా బుజ్జి, భూక్య రాములు, సముద్ర లింగాపూర్ తండాకు చెందిన భూక్య చంద్రకళ, అడ్డ బోరు తండాకు చెందిన భూక్యా నగేష్(33), రుద్రాంగి గ్రామానికి చెందిన గుంజే రాధ(35), నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన ఇస్లావత్ వర్జియా(65), ఇస్లావత్ మధుకర్(35) లపై కేసులు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహత్యం వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారు చేయడమనేది చట్ట వ్యతిరేకమైన చర్య అన్నారు. గుడుంబా తాగడం అనేది ఆరోగ్యానికి చాలా హానికరమని, అది తయారు చేసే విధానం నిబంధనలకు పూర్తి విరుద్ధమని వెల్లడించారు. నాటు సారా తయారు చేయడానికి ఆరోగ్యానికి హాని చేసే యూరియా, మురికి నీరు, పటిక బెల్లం ఉపయోగిస్తారని దీనివల్ల తీవ్ర అనారోగ్య సమస్యల తోపాటు ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రభుత్వం పాలసీకి వ్యతిరేకంగా డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో కొంతమంది రహస్యంగా ఇండ్ల వద్ద,పంట పొలాల వద్ద,అటవీ ప్రాంతంలలో కలుషిత నాటుసారా తయారు చేస్తూ, విచ్చలవిడిగా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారి పూర్తి వివరాలు సేకరిస్తున్నామని,త్వరలోనే వారందరినీ పట్టుకొని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉప ముఖ్యమంత్రి సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాల సమస్యపై ప్రకటన చేయాలి

**-(ఎస్సికెఎస్-సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు**

**సూర్య, సెంటినరీ కాలనీ 13 :**

సింగరేణి సంస్థ పర్యటనకు ఈ నెల 31వ తేదీన గోదావరిఖనికి వస్తున్న ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుదల ఇతర సమస్యలపై ప్రకటన చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం (సిఐటియు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బల్గూరి మధు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఉప ముఖ్యమంత్రి కి లేఖను వ్రాశారు. తెలంగాణలో అతిపెద్ద రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి. సింగరేణి లోని అన్ని విభాగాలలో నేడు సుమారు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, బొగ్గు ఉత్పత్తిలో, సింగరేణి సాధిస్తున్న లాభాలలో, సంస్థ అభివృద్ధిలో కాంట్రాక్ట్ కార్మికులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో వారికి వేతనాలు పెంచడంలో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, మల్లు భట్టి విక్రమార్క ఉప ముఖ్యమంత్రిగా, ఇంధన శాఖ మంత్రి గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే 2023 డిశంబర్ లో నిర్వహించిన సింగరేణి మెదటి సమీక్షా సమావేశం లోనే సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల వేతనాలు ఇతర సమస్యలపై చర్చ జరిపి వేతనాలు పెంచాల్సిన అవసరం ఉందని ప్రకటించారు. 2024 ఫిబ్రవరి 25న కొత్తగూడెంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం సందర్భంగాను తిరిగి దానిని పునరుద్ఘాటించారు. నాటి నుండి సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అశతో వేతనాల పెరుగుదల కోసం ఎదురు చూస్తున్నారని, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపుదలపై సింగరేణి యాజమాన్యం కనీస స్పందన కూడా కనబర్చడం లేదని, 2022 సెప్టెంబర్ 9 నుండి 26 వరకు జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా 26.09.2022న లేబర్ అధికారుల సమక్షంలో ఒప్పందం జరిగిందని అన్నారు. ఈ ఒప్పందాన్ని కూడా సింగరేణి యాజమాన్యం అమలు చేయడం లేదు. ఒప్పందం చేసుకొని కూడా బోనస్ పెంచడంలేదు. లాభాల బోనస్ లేదు. ఇఎస్ఐ కి చెల్లించాల్సిన 6 నెలల అడ్వాన్స్ డబ్బులను సింగరేణి చెల్లించలేదు. ఫలితంగా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు ఇఎస్ఐ అమలు కావడంలేదు వేతనాల పెంపుదల విషయమై జి.ఓ.నెం.22 అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వానికి 26.09.2022న లేఖ వ్రాసిందని, జి.ఒ- 22 ప్రకారం రోజుకు రూ.854/- చెల్లించాలి కానీ ఈ లేఖపై రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి నేటికి రిప్లై ఇవ్వలేదని అన్నారు. కొలిండియాలో ప్రస్తుతం అన్స్కిల్డ్కు రూ.1242/-లు చెల్లిస్తుండగా, సింగరేణిలో అన్స్కిల్డ్కు రూ.522/-లు చెల్లిస్తున్నారని, ఫలితంగా సింగరేణి కాంట్రాక్టు



కార్మికులు రోజుకు రూ.720/-లు నెలకు రూ.18,720/-లు నష్టపోతున్నారని అన్నారు. 2024 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తనని గెలిపిస్తే నెల రోజుల్లో కోలిండియా వేతనాలు సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు అమలు చేస్తామని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాగూర్ ప్రకటించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరిఖనిలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో తమను గెలిపిస్తే సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచుతామని ప్రకటించారని, ముఖ్యమంత్రి ఇల్లందు, భూపాలపల్లి పర్యటన సందర్భంగా కూడా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పై హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ముఖ్యమంత్రి కి , కోల్ బెల్ట్ ఎంఎల్ఎలకు ప్రజా ప్రతినిదులకు , మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చారు.కానీ నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికుల వేతనాలను పెంచలేదు .కానీ నేటి వరకు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతనాలను పెంచలేదు. ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్కెనా రామగుండం ఎమ్మెల్యే, ఇతర కాంగ్రేస్ ప్రజా ప్రతినిదులు చోరవ చేయాలని, ఉప ముఖ్యమంత్రి తో ప్రకటన చేయించాలని కోరారు.

# సింగరేణి లో పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులకు విధించే పెనాల్టీ విధానాన్ని రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్టు కార్మికులు ఏ రోజైనా ఆరోగ్యం బాగాలేక, కుటుంబంలో పని ఉండి డూటికి ఒక్కరోజు రాకపోయిన అతను పని చేసిన వేతనం నుంచి ఒక్క రోజుకు 500 రూపాయలు పెనాల్టీ పేరిట సంబంధిత కాంట్రాక్టర్ రికవరీ చేయడం జరుగుతుందని, దీనిని రద్దు చేయాలని గత ఫిబ్రవరి 8వ తేదీన హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో



చైర్మన్ బలరాం కి వినతి పత్రం ఇచ్చి సంబంధిత అంశంపై మాట్లాడడం జరిగిందని అన్నారు. అదే విధంగా కొత్తగూడెంలో డైరెక్టర్ (పా) ఎన్ వి కే శ్రీనివాస్ కి కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, జిఎం సివిల్, జిఎం పర్సనల్, అదే విధంగా అన్ని ఏరియాల జిఎంలకు కూడా పెనాల్టీ రద్దు చేయాలని వినతిపత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ అనే పద్ధతి రద్దు కాక కార్మికులు చేసిన వేతనం నుంచి కోతలు విధించడం వల్ల ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని, కాబట్టి ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం మాటలకు పరిమితం కాకుండా చేతలకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**సూర్యమల్యాల**



ప్రతి కార్యకర్త గడప గడప కి వెళ్లి సభ్యత్వాలు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు నేరెళ్ల శ్రవణ్ కుమార్ అన్నారు గురువారం మల్యాల మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ నేరెళ్ల శ్రవణ్ కుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బూత్ లో రెండు వందలకు పైగా సభ్యత్వాలు చేపించాలని వారు కోరారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో,వచ్చే సాధారణ ఎన్నికల్లో బీజేపీ అధిక మెజార్టీ స్థానాలు గెలువబోతుందని వారు తెలిపారు. ఈ నెల 31 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బూత్ కమిటీలు సమావేశాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర పార్టీ కోరిందని, మండలం లో అన్ని బూత్ లు సమావేశాలు ఏర్పాటు చేసుకొని అధిక సభ్యత్వం నమోదు చేసి జిల్లా లో మొదటి స్థానంలో నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం. ఓబిసి మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. కుక్కెర మల్లేశం యాదవ్. ముత్యాల మధు. బండారి రాజు. సంకుర్తి వేణు .కర్బూజ చక్రం గౌడ్. పొనుగంటి గౌతమ్ రాజ్. నక్కా ఆనందం. పోర%శీ%డ్ల మహేష్. జవ్వాజి రాజ్ కుమార్. సునాకుల శ్రీనివాస్.,బూత్ కమిటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**సూర్య జూలపల్లి**

ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికుడుగా పేరు పొందిన గిడుగు వెంకట రామమూర్తి జన్మదినం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని, న్యూ బ్రిలియంట్ ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులైన కంకణాల రవి, పోరండ్ల కావ్యను ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు,తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని, తెలుగు యొక్క కీర్తిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు తెలుగు భాష ప్రాముఖ్యత" అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్ కొండ సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరేణి సేవా సమితి ఒకేషనల్ కోర్సుల ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సేవా సమితి ఆర్జీ-2 ఏరియా ఆధ్వర్యంలో 2024-25 వ సంవత్సరానికి గాను నిర్వహించు ఒకేషనల్ కోర్సులైన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సులను ఈ నెల 30వ తేదీన ఉదయం 10.00 గంటలకు కమ్యూనిటీ హాల్ నందు ప్రారంభించనున్నట్లు ఏరియా డిజిఎం (పర్సనల్) %ు% అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఒక (ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి.సూర్యనారాయణ మరియు ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి-సూర్యనారాయణ లు ముఖ్య అతిధులు గా హాజరై కోర్సులను ప్రారంభిస్తారని తెలిపారు. ఒకేషనల్ కోర్సులైన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మరియు కంప్యూటర్ కోర్సులను నేర్చుకొనుటకు దరఖాస్తు చేసుకున్న 8 ఇంక్లైన్ కాలనీ మరియు పోతన కాలనీ మహిళలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని తెలిపారు.

## బిజెపి సభ్యత్వ నమోదు ను విజయవంతం చేయండి

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని మండల బిజెపి పార్టీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిoచిన సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్ని కార్యకర్తలకు సభ్యత్వ నమోదుకు ప్రకియ గురించి సూచ ౕనలు సలహాలు చేశారు. సెప్టెంబర్ 2 నుండి ప్రారంభమవుతున్న పార్టీ సభ్యత్వ నమోదు ను చేయాలని సూచించారు. ప్రతి బూత్ లో 250 సభ్య త్వాలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అందుకోసం కార్యకర్తలు అందరూ పనిచేయాలని కార్యకర్తలే పార్టీ పునాదులు అని బిజెపి పార్టీ అభిమానులను పార్టీ సభ్యత్వం అందించి భారతీయ జనతా పార్టీ కుటుంబంలోకి ఆహ్వానించాలని అన్నారు. తెలంగాణలో ప్రజలు బిజెపిని అదిరిస్తూన్నారని దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం అవినీతి రహిత పాలనకు ప్రజలు మద్దతు తెలుపుతున్నారని సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పేర్కొన్నారు . ఈకార్యక్రమంలో బిజెపి మండల నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాజేశం, గౌతమ్ రెడ్డి, రఘుపతి రెడ్డి, సాయిబాబా, నాగరాజు, హరీష్, రామచంద్ర రావు, శంకర్, నరేష్%ఓ% వెంకట్రావు, రమణాచారిజ్ అంజి, మహేందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా మార్కెట్ కమిటీలు నిలవాలి

**- ఘనంగా మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం**

**- మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ**

**సూర్య, ఇల్లంతకుంట**



రైతులకు అన్నీ విధాలా ప్రభుత్వ సంక్షేమ పథకాలతో వ్యవసాయ మార్కెట్ కమిటీలు అండగా నిలవాలని మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలం లోని జంగంరెడ్డిపల్లే శ్రీ రామలింగేశ్వరస్వామీ ఆలయ ప్రాంగణం లోని ఫంక్షన్ హాల్లో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య-మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్, పాలక వర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరుయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గంలో మొట్టమొదటి మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం చేసిన చైర్ పర్సన్, వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులకు తోలుత శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయిన పార్టీ జెండా మోసి పని చేసిన ప్రతి కార్యకర్తకు అవకాశం కల్పిస్తుందన్నారు.అవకాశం రాని నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడాఆందోళన పడవద్దని,రాబోయే రోజుల్లో ఇతర నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు వస్తాయని తెలిపారు.రైతుల సమస్యలపై అవగాహన ఉన్న వారికి ఈ పదవులు కల్పించినట్లు,మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు రైతుల సంక్షేమ కోసం పనిచేస్తూ వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎవరు చేయని విధంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేశారని గుర్తు చేశారు. అర్హులైన వారందరికీ రుణమాఫీ మాఫీ చేస్తుందని, ఎవరు కూడా ఆధైర్య పడవద్దు కోరారు.అనంతరం చైర్ పర్సన్,వైస్ చైర్మన్, పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో నూతన పాలక వర్గ కమిటీ తో కలిసి ఎమ్మెల్యే చెట్ల మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ అధికారి ప్రకాష్,సెకరేటరీ హరినాథ్,ఏ ఓ సురేష్రెడ్డి,తాజా మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి రాఘవరెడ్డి, నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, సీనియర్ నాయకులు గుడిసె ఐలయ్య యాదవ్, చిట్టి ఆనంద రెడ్డి,ఆకుల సత్యం, బాస్కర్ రెడ్డి,మీడియా సెల్ కన్వీనర్ బెజ్జంకి శ్రీనివాస్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గున్యా లాంటి విష జ్వరాలు తీవ్రంగా ప్రబలుతున్న నేపథ్యంలో జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటిం చాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో ప్రతి కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు విష జ్వరా లతో మంచాన పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరా లతో ఇబ్బంది పడుతున్న రోగుల బలహీనతను ఆసరా చేసుకొని ప్రైవేట్ ఆస్పత్రి యజమానులు తీవ్రమైన ఆర్థిక దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా వైద్యాధికారి తోపాటు జిల్లా కలెక్టర్ దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందే విధంగా చర్యలు చేపట్టాలని పంతం రవి కోరారు. రోగులకు అనవసరమైన టెస్టుల పేరుతో విపరీతమైన దోపిడీకి గురి చేస్తున్న హాస్పిటల్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పంతం రవి విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల మున్సిపల్ లో పారిశుధ్యం నిర్వహణ సరిగా లేక దోమలు విపరీతంగా పెరుగయాయని, తద్వారా దోమలతో సహవాసం చేస్తున్న ప్రజలు విపరీతమైన విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తాత్కాలిక ఉపశమనాలు కలిగిస్తున్నాయని,శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేయక పోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు ఈ విషయమై దృష్టి సారించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అందుబాటులో డాక్టర్లను ఉంచాలని, అనవసరమైన టెస్టులు చేస్తూ ఆర్థిక అరాచకత్వానికి పాల్పడుతున్న ప్రైవేట్ ఆసపత్రులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి,అధ్య వేణు,మంత్రి చంద్రయ్య, ఎగబట్టి రాజమల్లు,సదానందం తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతిలో తెలుగు భాష దినోత్సవ వేడుకలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ప్రఖ్యా త తెలుగు కవి,రచయిత, భాషా శాస్త్ర వేత్త గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతి సందర్భంగా తెలుగు భాష దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి తెలుగు భాషా వికాసానికి చేసిన కృషికి గాను ఆయన జయంతిని "తెలుగు భాష దినోత్సవం"గా జరుపుకుంటామని,తెలుగు భాష పట్ల ప్రేమను,గౌరవాన్ని పెంచడానికి ఈ దినోత్సవం ముఖ్య పాత్ర పోషి స్తుందని అన్నారు. అనంతరం పిల్లలు తెలుగు పద్యాలను పాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ కుమా ర్, తెలుగు భాషా బోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### అనుభూతులను ఆప్యాయతలను

## పంచుకునే భాష తెలుగు భాష

**సూర్య జగిత్యాల**



తెలుగు భాషలోని మాధుర్యం మరో భాషలో కనిపించదని, మనం మన బాధలను అనుభూతులను అనురా గాలను ఆప్యాయతలను ఆత్మీయం గా పంచుకొనే భాష తెలుగు భాషే నని జగిత్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కలువకుంట రామకృష్ణ అన్నారు. తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు విభాగం తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించింది. ప్రిన్సిపాల్ కె రామకృష్ణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి నేటి కాలం వరకు సాహిత్య పరంగా సాంస్కృతికపరంగా ఉన్న తెలుగు భాషా ఔన్నత్యాన్ని గూర్చి వివరించారు. ప్రస్తుత సమాజంలో తెలుగు భాష పై తగ్గుతున్న ఆదరణ గురించి ఆవేదన వ్యక్తం చేశారు. పరభాషలో భావ సమాచారాన్ని వ్యక్తం చేస్తామే కానీ మన లో కలిగే అనుభూతులను ఆప్యాయతలను అనురాగాలను కేవలం తెలుగు భాషలో మాత్రమే ఆత్మీయంగా పంచుకోగలుగుతామని పేర్కొన్నారు. కావున రేపటి పౌరులైన ఈ విద్యార్థులందరూ ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్నప్ప టికీ తెలుగు భాష పై ఉన్న మమకారాన్ని వదిలిపెట్టవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ టి ప్రమోద్ కుమార్, డాక్టర్ జి శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ జి చంద్రయ్య, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ సంగీతా రాణి, హిందీ అధ్యాపకులు డాక్టర్ వరప్రసాద్, రామ చంద్రం, సుజాత, నీరజ, డాక్టర్ జమున, విద్యార్థినులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**




రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అంద జేశారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్ టీవి.సురేష్ బాబు జన్మదినం సందర్భంగా కలవచర్ల గ్రామాని కి చెందిన మంథని సతీష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలు కాలు విరగడంతో పని చేసుకోక ఇబ్బంది పడుతున్నారు వారి కుటుంబ పరిస్థితి తెలుసుకొని వారికి నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ మాట్లాడుతూ జన్మదినం సందర్భంగా సభ్యులందరికీ సహకారంతో ఒక నిరుపేద కుటుం బానికి సహాయం చేయడం చాలా గొప్ప విషయమని, సతీష్ త్వరగా కోలు కోవాలని కోరు కుంటూ, అలాగే లయన్స్ క్లబ్ భవిష్యత్తులో సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్స్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, అబ్బు కేశవ రెడ్డి,డాక్టర్ శరణ్య మారుతి యాదవ్,బెల్లం జ్యోతి శ్రీనివాస్,దొడ్ల శ్రీనివాస్, కాటం సత్యం,శివ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలోనీ వార్డులలో తిరిగి రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న సేవల పట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో నీ పలు సమస్యలతో పాటు,మరుగు దొడ్ల సమస్య ఎమ్మెల్యే దృష్టికి ఆసుపత్రి సిబ్బంది తీసుకెళ్లగా,సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు గన్నే రాజీ రెడ్డి,డా.శశి కాంత్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి బలం

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు**

**సూర్య, వీణవంక**



సభ్యత్వ నమోదు అనేది పార్టీకి పునాది లాంటిదని, కార్యకర్తలే బిజెపి పార్టీ బలం అని జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు అన్నారు. గురువారం వీణ వంక మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి అధ్యక్షతన సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు హాజరై మాట్లాడుతూ దేశంలో ఉన్న అత్యధిక రాజకీయ పార్టీలు కొంత మంది వ్యక్తుల మీద ఆధారపడి ముందుకు వెళ్తాయని, కానీ బీజేపీ పార్టీ కార్యకర్తల పార్టీ అని, ఇది ఒక వ్యక్తి మీద ఆధారపడి నడిచే పార్టీ కాదని, సమిష్టి నిర్ణయం ప్రకారం ముందుకు వెళుతుందని తెలిపారు. ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి ప్రతి కార్యకర్త సభ్యత నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో దేశాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లడంలో సఫలీకృతం కావడం జరిగిందని సంతోషించారు. ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో పూర్తిగా కనుమరుగు అయిందని, బిఆర్ఎస్ 10 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం మొత్తం అధోగతి పాలు అయిందని, తెలంగాణ ప్రజలకు అండగా బిజెపి పార్టీ అనేక ఉద్యమాలు చేస్తుందని, తెలంగాణ ప్రజలు కూడా బిజెపి తెలంగాణలో అధికారం రావాలని కోరుకు ంటున్నారని, మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి వచ్చిన ఓటు బ్యాంకు దానికి నిదర్శనమని అన్నారు. సెప్టెంబర్ 1వ తేదీన నరేంద్ర మోడీ సభ్యత నమోదును ప్రారంభిస్తారని, ప్రతి బీజేపీ కార్యకర్త నరేంద్ర మోడీ ప్రభుత్వం చేసిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పెద్ద ఎత్తున బిజెపి సభ్యత్వం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మండల అధ్యక్షుడు రామిడి ఆదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, నాయకులు పెద్ది మల్లారెడ్డి, రవీందర్, వీరాస్వామి, సమ్మయ్య, శ్రీనివాస్, ఎంపిటిసి స్వామి, నాయకులు రవీందర్, వెంకటేష్, రవీందర్, కొండల్ రెడ్డి, రాజ్ కుమార్, మధునయ్య, దేవేందర్ రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-2లో డెత్ రిలీఫ్ చెక్కుల పంపిణీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో యూనియన్ నాయకుల సమక్షంలో డెత్ రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ గురువారం జరిగింది. ఓసీపీ-2లో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఉప్పు వెంకటేశ్వర్లు, గాదం విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు సింగరేణి కార్మికుల నుంచి వసూలు చేసిన డెత్ రిలీఫ్ ఫండ్ ను ఒకరికి రూ.లక్ష చొప్పున 2 చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓసీపీ-2 మేనేజర్ కె.వి రామారావు, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, ఏఐటీయూసీ బేస్ వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ, ఏ.పోశం, సీనియర్ అసిస్టెంట్, ఎండీ. షరీఫ్ పాల్గొన్నారు.

## క్రీడాకారులకు సన్మానం

**సూర్య మెట్‌పల్లి టౌన్**

జాతీయ క్రీడ దినోత్సవం సంద ర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో క్రీడ అధ్యాపకుడు ఆల్ రౌండర్ గంగాధర్, జాతీయ క్రీడాకారులు గజెల్లి హర్శిని, దేవి శ్రీ, ప్రసన్న, లక్ష్మి నర్సు లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఇల్లెదుల శ్రీనివాస్, సెక్రటరీ గూండా రాకేష్, క్యాసియర్ నాంపల్లి వేణు గోపాల్, జెడ్ సీ గడ్డం శంకర్ రెడ్డి, చర్లపల్లి రాజేశ్వర్ గౌడ్, రఘుపతిలు ఉన్నారు.



# మక్త్యా నాయక్ తండాలో ఘనంగా తీజ్ ఉత్సవాలు

**- ముఖ్యఅతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం మక్త్యా నాయక్ తండా లో గిరిజనుల సాంస్కృతిక పండుగ తీజ్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ హాజరయ్యారు. పెద్ద ఎత్తున మహిళలు,యువతులు, యువకులు, అందరూ కలిసి గిరిజనులు సాంప్రదాయ వేషాధారణలో ప్రత్యేక పూజలు చేసి ఘనంగా నిర్వహించారు.

**-తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు...**

లంబాడ గిరిజనుల కుల దేవతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారా, లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగ.



తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం. ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగ జాయింట్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బంజార సభ్యులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తీజ్ పండుగ వేడుకల్లో సాంప్రదాయ గిరిజన దుస్తులతో మహిళలతో కలిసి ఆడిపాడారు. తీజ్ పండుగ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో తండ నాయక్ శ్రీనివాస్ నాయక్, కారోబార్ భీమ నాయక్ , మాజీ సర్పంచ్ , ఆల్ ఇండియా బంజర సేవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు గోపి నాయక్, ఎల్హెచ్ పి ఎస్ జిల్లా ఉప అధ్యక్షులు అజ్మీరా భాస్కర్ నాయక్, తండ పెద్ద మనుషులు ప్రవీణ్ నాయక్ ,రమేష్ నాయక్, వాళ్య నాయక్, గంగా రం నాయక్, గిరిజన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు కు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీలోని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయంలో గురువారం శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీను బాబు కు గణ సన్మానం చేశారు. దేవాలయం 8వ వార్షికోత్సవం సందర్భంగా పూజలలో ఆయన పాల్గొన్నారు. పూజారి శ్రీనివాసాచార్యులు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ సంఘం నాయకులు ఒర్రె సురేష్, ఒర్రె సదయ్య, అల్వాల తిరుపతి, బనుక అంజి, బత్తిని ఐలయ్య, అల్వాల వెంకన్న, ఎండీ. గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

### భూ అక్రమ విరాసత్ పై తాసిల్దార్ కార్యాలయంలో

## ఆర్డిఓ రమేష్ బాబు విచారణ.

**సూర్య శంకరపట్నం**

శంకరపట్నం 04 తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నాడు భూమి అక్రమ విరాసత్ పై హుజురాబాద్ ఆర్డీఓ రమేశ్ బాబు సందర్శించారు. మండలంలోని మొలంగూర్ గ్రామానికి చెందిన పొద్దుటూరి శంకరమ్మ ఫిర్యాదుతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీఓ విచారణ చేపట్టారు. శంకరమ్మ కొడుకు వీరారెడ్డి ఇటీవల మరణించగా ఆయన పేరున ఉన్న భూమిని వీరారెడ్డి కుమార్తెలు భూమిని అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న వాదనతో విచారణ జరుగుతోంది. విచారణ అనంతరం పూర్తి నివేదికను కలెక్టర్‌కు అందజేస్తున్నట్లు ఆర్డిఓ రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బత్తుల భాస్కర్, నయాబ్ తాసిల్దార్, ఆర్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహేందర్ చికిత్సకు మంత్రి పొన్నంకు విన్నపం

**సూర్య కరీంనగర్ టౌన్**



అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరిన సాక్షి దినపత్రిక స్పోర్ట్స్ రిపోర్టర్ సిలివేరి మహేందర్ ను ప్రభుత్వం తరపున ఆదుకుంటామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తెలిపారు. క్రీడా దినోత్సవం సందర్భంగా గురువారం మంత్రి కరీంనగర్లోని ప్రాంతీయ క్రీడా పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి , కోశాధికారి నాగిరెడ్డి సిద్ధారెడ్డి , ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డిలు మహేందర్ ఆరోగ్య స్థితిని వివరించారు .పేద కుటుంబానికి చెందిన మహేందర్ గత పది రోజులుగా హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం దాదాపు 30 లక్షలు ఖర్చు అవుతుందని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందించాలని వారు మంత్రిని కోరారు. ప్రభుత్వం తరపున మహేందర్ కు అన్నివిధాల సహాయం అందిస్తామని మంత్రి తెలిపారు.

## డీజే సిస్టం సీజ్.. కేసు నమోదు...

**-ఎస్ఐ,బి. రామ్మోహన్**

**సూర్య గంభీరావుపేట**

ఏలాంటి పర్మిషన్ లేకుండా డీజే సిస్టం పెట్టి గంభీరావుపేటలో ప్రజలను ఇబ్బదులకు గురిచేసిన కామారెడ్డి జిల్లా రామారెడ్డి గ్రామానికి చెందిన గురిజాల చందు అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి డీజే సిస్టం సీజ్ చేసినట్లు ఎస్సై రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డిజె సౌండ్ సిస్టం ఎవరైనా పర్మిషన్ లేకుండా ఉపయోగించకూడదని డీజే సిస్టంను ఉపయోగించి ప్రజలకు ఇబ్బంది కలగజేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## వ్యాసరచన పోటీల్లో నోబెల్ విద్యార్థికి ప్రథమ బహుమతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రజ్ఞా వికాస్ సంస్థ ఆద్వర్యంలో తెలంగాణా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పెద్దపల్లి నోబెల్ హై స్కూల్ 8వ తరగతి విద్యార్థిని అక్షర సత్తా చాటింది. వ్యాసరచన పోటీల్లో జిల్లాస్థాయిలో మొదటి బహుమతి అందుకుంది. శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామీజీ పేరున ముచ్చింతల్లో రెండు రోజుల క్రితం పోటీలు నిర్వహించారు. పోటీ ఫలితాలను శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామీజీ గురువారం ఆవిష్కరించారు. ఫలితాల్లో అక్షర పెద్దపల్లి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి రూ. 6వేల ప్రోత్సాహక బహుమతితో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకుంది. అద్భుత ప్రతిభతో రాణించిన అక్షరను నోబెల్ పాఠశాల చైర్మన్ ఎర్రోజు మోహన్ రాజా, ప్రిన్సిపల్ ప్రణీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రుణమాఫీ ప్రక్రియను పరిశీలించిన ఏ.డీ అంజనీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

రుణమాఫీ- 2024 లో భాగంగా రైతు కుటుంబ నిర్ధారణ ప్రక్రియలో భాగంగా రత్నాపూర్ రైతు వేదిక లో రుణమాఫీ ప్రక్రియను మంథని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అంజనీ గురువారం పరిశీలించారు. రామగిరి మండలం లో ఉన్న బ్యాంకులలో రుణం తీసుకున్న రత్నాపూర్ గ్రామానికి చెందిన రేషన్ కార్డు లేని రైతులు, వారి కుటుంబ నిర్ధారణ లో భాగంగా కుటుంబంలో అందరి సభ్యుల ఆధార్ కార్డులు, ధ్రువీకరణ పత్రాలు మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ కు అందించడం జరిగింది. రుణమాఫీ కి సంబంధించిన యాప్ లో సంబంధిత పత్రాలు అప్లోడ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ గుడికందుల. అరవింద్,వేల్పుల. నవీన్,రైతులు పాల్గొన్నారు.

## మైసమ్మ దేవాలయానికి రూ. 5016 ల విరాళం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ లోని మైసమ్మ దేవాలయానికి రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు రూ.5016 లు విరాళం అందించారు. దేవాలయం 8వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం పూజలు నిర్వహించారు. పూజారి శ్రీనివాసాచార్యులు హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మార్కెట్ సంఘం నాయకులు ఒర్రె సురేష్, ఒర్రె సదయ్య, అల్వాల తిరుపతి, బనుక అంజి, బత్తిని ఐలయ్య, అల్వాల వెంకన్న, ఎండీ. గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

**సూర్య రుద్రంగి**

రుద్రంగి మండలం బడితండా గ్రామంలో గిరిజన వాసులు తీజ్ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన నాయకులు మాట్లాడుతూ వర్షాలు సంమృద్ధిగా కురిసి పాడి పంటలు సంమృద్ధిగా పండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ తీజ్ పండగను నిర్వహించు కుంటామన్నారు. వివాహం కాని గిరిజన యువతులు తొమ్మిది రోజులు మేరమ్మ దేవతకు పూజలు చేసి మొదటి రోజు గోదుమ దన్యాలను బుట్టలో ఉంచి తొమ్మిదవ రోజున గోదుమ మొలకలను చెరువులో నిమగ్నం చేయడం వల్ల యువలులకు పెళ్లితర్వత అంతశుభం జరగాలనీ కోరుతూ మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించు కోవడం జరుగుతుందన్నారు. గిరిజన తండాలో పూర్వం నుండి ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. దీనిలో భాగంగా గ్రామ దేవతలకు, పశువులకు పూజలు చేయడం జరుగుతుందని అన్నారు. భక్తులు మేరమ్మ దేవతను దర్శించుకొని మొక్కులు చెల్లించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారని పూజారి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మాలోత్ కోటిబాయి, నాయకులు రాం దాస్, గజన్, భూపతిలతో పాటు గిరిజన మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.



## వ్యాపారస్తులకు పోలీస్ కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని హోటల్ యజమానులకు, వ్యాపారస్తులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. గత మూడు రోజుల క్రితం కాంగ్రెస్,టీఆర్ఎస్ నాయకులు మధ్య ఘర్షణ జరిగిన విషయం విధితమే. పన్నూరు ఎక్స్ రోడ్డులో వివాదం చెలరేగడంతో మంథని సీ.ఐ బోల్లపల్లి రాజు, రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ లు హోటల్ నిర్వాహకులను పిలిచి కౌన్సెలింగ్ నిర్వహించారు. దుకాణాల వద్ద, హోటల్స్ వద్ద జనం గుమ్మి గుడకుండా చూసుకోవాలని, వాహనాలు రోడ్లమీద నిలపకుండా చూసుకోవాలని హెచ్చరించారు, పోలీస్ పెట్రోలింగ్ సమయంలో దొరికితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. రాత్రి 10.00 గంటల తర్వాత దుకాణాలు మూసివేయాలని కోరారు. లేనిపక్షంలో చట్టపరంగా చర్యలు తప్పవని వారు కౌన్సిలింగ్ లో హెచ్చరించారు.

## ఖాళీల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం..

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలంలోని నర్మాల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ 05, బైపీసీలో 07 ఖాళీలు ఉండడంతో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం సృజన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం నందు ఏస్సి 01 ఎస్టి 01బీసీ 01 మైనారిటీ 01ఎస్ సి సి 01 బైపీసీ ప్రథమ సంవత్సరం ఇంటర్‌లో ఎస్ సి 02బీసీ 01ఎస్ టి 02 మైనారిటీ 01ఎస్ సి సి 01 మొత్తం 7సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. మార్చి 20 24 లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన వారు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలలో ఈ నెల 31 నందు ఉదయం 10 గంటల లోపు స్పాట్ అడ్మిషన్కు హాజరు కావాలని, పూర్తి వివరాలకు 9392407465,ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాల కార్యాలయంలో వెంటనే సంప్రదించాలని ప్రిన్సిపాల్ యం సృజన కోరారు.

## ఘనంగా తెలుగుభాష, క్రీడా దినోత్సవం

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గురు వారం గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని తెలుగుభాష దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించి 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఆంగ్లపదం ఉపయోగించకుండా రెండు నిమిషాలు తెలుగు భాషలో మాట్లాడే విధంగా ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం ధ్యానంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ధ్యాన్ చంద్ జీవిత చరిత్ర తెలుసుకొని, అతన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు,కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి ..

**- డిఎస్పీ ఉమా మహేశ్వర రావు.**

**సూర్య మెట్‌పల్లి:-**




విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని మెట్‌పల్లి డిఎస్పీ ఉమా మహేశ్వర రావు అన్నారు. గురువారం జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోషియేషన్ ఆద్వర్యంలో నిర్వహించిన కాగడ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. క్రీడలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం బిజెపి అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, అసోసియేషన్ సంఘం అధ్యక్షులు విబి. మహర్షి, ఉపాధ్యక్షుడు రాందాస్, ఫిజికల్ డైరెక్టర్ ఆల్ రౌండర్ గంగాధర్, అశోక్,కార్తీక్, వేణు విద్యార్థులు పాల్గొన్నారు.

## 31న సింగరేణి లో డిప్యూటీ సీఎం భట్టి పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో ఈ నెల 31వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన ఖరారైంది. ఉదయం రామగుండం జెన్కో 800 మెగావాట్ల లో పర్యటించి, ఆర్జీ-1 మేడిపల్లి ఓసీపీ లో పర్యటిస్తారు. గోదావరిఖని సెక్టార్-2 లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం టియుఎఫ్ఐడిసి అమృత్-2.0 కార్యక్రమానికి శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం చెన్నూర్ లో 11 మెగావాట్ల సోలార్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు. ఎస్టీపిపి పవర్ ప్లాంట్ లో ఫ్లోటింగ్ సోలార్, అడ్మిన్ బ్లాక్ కార్యాలయం కంట్రోల్ రూమ్, సిఓటు మిథనాల్ ప్లాంట్ ను ప్రారంభిస్తారు. 1X800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేస్తారు.

# గ్రామ దేవతలను అలక్ష్యం చేస్తే...

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలో గ్రామదేవత(పోచమ్మ తల్లి) కు చల్లంగా చూడాలని గ్రామస్తులు గురువారం ప్రత్యేక పూజలు చేసి ముడుపులు కట్టి పండుగ చేసుకుంటామని ఆనతి తీసుకున్నారు. ప్రతీ ఇంటికీ ఒక కుటుంబ పెద్ద ఉన్నట్లే, ప్రతీ గ్రామానికీ పెద్దగా,అందరినీ సంరక్షించే తల్లిగా, భూతప్రేతాలను, గాలినీ ధూళినీ దరిచేరని వ్వకుండా గ్రామపు సరిహద్దు వద్దనే కట్టడి చేస్తూ మనల్ని కంటికి రెప్పలా కాపాడే కల్పవల్లిగా అమ్మవారిని (పోచమ్మ తల్లి )ఆరాధించడం మన సంస్కృతిలోనే ఉంది. అలా కాపాడే తల్లినే గ్రామ దేవత అని పిలుచుకుంటాము. ప్రతీ ఏడు అమ్మ వారికి జాతర చేసి, నైవేద్యం సమర్పించి మన కృతజ్ఞత తెలుపుకుంటాము. ఆ జగన్మాత ఒక్కరే అయినా ప్రతీ గ్రామంలోనూ వారికి తోచిన పేరుతో పిలుచుకుంటారు భక్తులు. సహస్రకోటి నామాలు కలిగిన ఆ తల్లి ఏ పేరుతో పిలిచినా పలుకుతుంది. ఒక రాయిని అమ్మగా భావించి పసుపు, కుంకుమ,గాజులు, రవికెలు, పువ్వులు, ధూప దీప నైవేద్యాలు పెట్టి పూజించినా, అందులో నుండే పలుకుతుంది, కోరికలు తీరుస్తుంది, వ్యాధులు నివారిస్తుంది ఆ తల్లి. పెద్దపెద్ద స్తోత్రాలు, పూజా తంతులతో పనిలేదు, భక్తితో ప్రేమతో పిలిస్తే చాలు, యద్భావం తద్భవతి అన్నట్లు మన భావాననుసరించి కోరికలు నెరవేరుస్తుంది. గ్రామ దేవతలను పూజించి, జాతరలు, తిరునాళ్ళు, అగ్నిగుండ ప్రవేశాలు చేయడానికి కొన్ని రోజులను కేటాయించారు మన పూర్వీకులు. ఆ రోజులు రావడానికి ముందే ఆ గ్రామంలో చాటింపు వేస్తుంటారు, ఆ జాతర రోజులలో ఎవరూ ఆ గ్రామ సరిహద్దులు దాటకూడదని నియమం ఉండేది. ఏదైనా అత్యవసరమైన పనుల మీద గ్రామ పొలిమేర దాటవలసి వస్తే ముందుగా అమ్మను దర్శించి, వారు వెళ్తున్న పనిని అమ్మకు చెప్పుకుని, చీకటి పడడానికి ముందే తిరిగి గ్రామానికి వస్తామని చెప్పి మరీ వెళ్ళేవారు. జాతర రోజులలో ఆ గ్రామం అంతా ఎంతో కోలాహలంగా ఉంటుంది. హరికథలు, తోలుబొమ్మలాటలు, కుస్తీలు,నృత్య ప్రదర్శనలు, పాటలు, అనేక తినుబండారాల అమ్మకాలు, అగ్నిగుండంలో నడవడాలు, మొక్కులు తీర్చుకోవడాలు ఇలా ఎంతో ఆహ్లాదకరంగా ఉండేది. ప్రతీ ఇంటి వారు తమ చేతితో స్వయంగా చేసిన నైవేద్యాలు అమ్మవారికి నివేదించేవారు. విరివిగా అన్నదానాలు జరిగేవి. ఆ గ్రామమంతా ఒకే కుటుంబంలా కలిసి మెలిసి జాతర చేసుకునే వారు. ప్రతీ ఏడు రైతులు తమ పంటలో కొంత భాగం అమ్మకు ఇచ్చేవారు. అనేక కారణాల వల్ల పోరుగూళ్ళలో జీవనాన్ని సాగించే వారు కూడా తమ గ్రామదేవతల జాతరకు తప్పకుండా వెళ్ళి వచ్చేవారు. విదేశాలలో స్థిరపడిన వారు సైతం జాతరకు వచ్చి వెళ్ళేవారు. కానీ క్రమక్రమంగా పరిస్థితులు మారిపోతున్నాయి. కొందరికి తమ గ్రామం పేరు కూడా తెలీదు. తమ గ్రామదేవత పేరు కూడా తెలీదు. అనేకచోట్ల వివిధ కారణాల వల్ల గ్రామ దేవతలను పూజించడం మానేశారు. గ్రామ దేవతల ఆలయాలను ధ్వంసం చేస్తున్నారు, పూజలు ఆగిపోయాయి. కారణాలు మీకు తెలిసినవే వాటిని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కొన్ని గ్రామాలలో తమ పిల్లలకు గ్రామదేవత పేరు కూడా జతచేర్చి నామకరణం చేసేవారు. వేరే ఊళ్లలో స్థిరపడేవారు తమ గ్రామ దేవత చిత్రపటం తమ ఇళ్ళలో పెట్టుకుని పుజించుకునేవారు. అలా తరతరాలుగా తమ గ్రామదేవత ఉనికి తెలిసేది.కానీ ఇప్పుడు అలా లేదు. ఇది గ్రామదేవతకు, ప్రకృతి మాతకు చేస్తున్న అపరాధం. భయంకరమైన అంటువ్యాధులను సైతం గ్రామ పొలిమేర దాటకుండా ఆపే అమ్మవారిని అలక్ష్యం చేయకూడదు. ప్రతీ ఇంట్లో తమ గ్రామ దేవత చిత్రపటం తప్పకుండా ఉండాలి.తరువాత తరానికి గ్రామదేవత శక్తి, విలువ తెలియజేయాలి. మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి. ప్రస్తుతం ప్రబలుతున్న అంటువ్యాధులు ప్రకృతి ప్రకోపాన్ని మనకు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఇకనైనా మనం గ్రామదేవతలను అలక్ష్యం చేయక పూజించుకుందాం.అమ్మవారిని వేడుకుందాం.

# పిల్లల కదలికలను తల్లిదండ్రులు అనునిత్యం గ్రహించాలి

**- గోదావరిఖని ఏసిపి మడత రమేష్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పిల్లలపై తల్లిదండ్రులు బాధ్యతను మరవకుండా అనునిత్యం వారి కదలికలను గమనిస్తూ ఉండాలని గోదావరిఖని ఏసిపి మడత రమేష్, జగిత్యాల జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ లు అన్నారు. సెంటినరీ కాలనీ లోని మంథని జేఎన్టీయూ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు స్థానిక ప్రిన్సిపాల్ డాక్టర్ చెరుకు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. పిల్లల భవిష్యత్తు మంచిగా ఉండాలంటే వారితో మనము ప్రేమగా మెదులాలని, అప్పుడే ఎలాంటి ఇబ్బందులు రావన్నారు. నూతనంగా చేరిన విద్యార్థులు తమ ఆశయాలను అందుకునేందుకు కృషి చేయాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కేవలం ఫీజుల చెల్లించి తమ బాధ్యత తీరిందనుకుంటున్నారని, వారి ప్రవర్తన కదలికలను పట్టించుకోవడం లేదన్నారు. చదువుకున్న దానిని ఆలోచనలతో సరైన దారిలో పెట్టాలన్నారు. అప్పుడే వారి ఉన్నత స్థానానికి ఉపయోగపడుతుందన్నారు. నెగిటివ్ ఓటమికి అడ్డుగోడలా ఉంటుందని, పాజిటివ్ గెలుపును అందుకునేలా ఉంటుందని, దీన్ని గమనించి ప్రతి విద్యార్థి పాజిటివ్ దృక్పథం ంతో ముందుకు సాగాలని అన్నారు. చదువు, సంస్కారం వేరుగా ఉండరాదు అన్నారు. సంస్కారం లేని చదువు అనర్ధకమన్నారు. ప్రతి విద్యార్థి చెడు మంచి ఏదో నిర్ణయించుకొని ముందుకు సాగాలన్నారు. ప్రతి విషయాన్ని వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటేనే విజయం సాధించగలరు అన్నారు. ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభావం ఉండాలన్నారు. నిరంతరం



శ్రమిస్తేనే పెట్టుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారన్నారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్ లేకుంటే ఏది సాధించలేమన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండి పూర్తిగా చదువుపైనే శ్రద్ధ పెట్టాలన్నారు. చదువును ఇష్టపడాలని, ఆటలు కష్టపడి ఆడాలని సూచించారు. దినచర్యను పాజిటివ్ గా ప్రారంభించాలన్నారు. నిత్యం లేవగానే తల్లిదండ్రులను గుర్తు చేసుకునేలా వారి ఫోటోలను చూడాలన్నారు. లక్ష్యం, ఆశయాలు చేరుకునేందుకు నాలుగేళ్లు అహర్నిశలు కష్టపడాలన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే నిత్యం శ్రమించాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ సతీష్, ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, లైబ్రరీ ఇంచార్జి రమణ, పరిపాలనాధికారి సుతుక్, నూతన విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ప్రాంతంలోని పలు గ్రామాల్లో గురువారం జరిగిన వివిధ నూతన వివాహ వేడుకలకు హాజరై వధూవరులను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కొత్తగా పెళ్లయిన వారిపై అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రణవ్ బాబు వెంట హుజురాబాద్ 30 వార్డు కౌన్సిలర్ తోట రాజేంద్రప్రసాద్, యూత్ కాంగ్రెస్ నాయకులు తిప్పారపు సంపత్, కొల్లూరి కిరణ్ కుమార్, కాజీపేట శ్రీనివాస్, చందమల్ల బాబు, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో గల ఆపిల్ కిడ్స్ పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి ఉపాధ్యాయ బృంద కలిసి పూలమాలవేసి తెలుగు భాషా దినోత్సవం గురించి విద్యార్థి విద్యార్థులకు తెలియపరచడం జరిగింది తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు భాషకు గుర్తింపు తెచ్చినటువంటి గిడుగు వెంకట రామమూర్తి సేవలను కొనియాడారు అనంతరం పాఠశాలలో తెలుగు బోధిస్తున్నటువంటి గౌతమి కి ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి, రజిత, జేబా పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీకై కుటుంబ నిర్ధారణలో వేగవంతం చేయాలి

**- ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ.**

**సూర్య. ఇల్లంతకుంట.**



రైతులకు ప్రభుత్వం రుణ మాఫీ పథకంలో కుటుంబ సభ్యుల నిర్ధారణ కై అధికారులు వేగవంతంగా చేపట్టి పూర్తి చేయాలని మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంకు ఎమ్మెల్యే రాగా వ్యవసాయ శాఖ ద్వారా పైన చేపట్టిన షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో కుటుంబ నిర్ధారణ చేస్తున్నటు వంటి కార్యక్రమంపై వ్యవసాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలం లో 591 మందికి గాను ఇప్పటివరకు 114 మందిని ఫ్యామిలీ గ్రూప్ కింద చేసినట్లు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశం లో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ.2 లక్షలను రుణ మాఫీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకొని అమలు చేస్తున్నారన్నారు. అర్హులైన మిగతా రైతులకు కుడా రుణ మాఫీ అయ్యేందుకు నిర్ధారణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎం సి చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి,తాజా మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి,నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్,నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వేంకటి,ఏ ఇ ఓ లు గంగ, అర్చన,రవళి,లతశ్రీ, జ్యోతి లున్నారు.

## ఆగి ఉన్న కారును ఢీకొన్న కారు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఓ ఇంటి ముందు ఉంచిన కారును వేగంగా వచ్చిన మరొకరు బుధవారం అర్ధరాత్రి తర్వాత ఢీ కొట్టిందని పోలీసులు తెలిపారు. వారి కథనం ప్రకారం అవధానుల శంకరయ్య శర్మ తన ఇంటి ముందు కారును ఉంచగా అర్ధరాత్రి తర్వాత వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో కారు డ్యామేజ్ కావడమే కాకుండా పక్కనున్న మెట్లు కూడా విరిగిపోయాయి. కారులో ప్రయాణిస్తున్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. కాగా పోలీసు లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడలతో శారీరక, మానసిక వికాసం

**- మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన సీఐ**

**సూర్య, హుజురాబాద్**

విద్యార్థులు కేవలం పుస్తకాల పురుగుగా కాకుండా చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల వల్ల శారీరక వికాసం, మానసిక ప్రశాంతత లభిస్తుందని హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ గౌడ్ అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలను సిఐ తిరుమల్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలను ఆడడానికి ప్రోత్సహించడం లేదని, పిల్లలు కేవలం ఇండోర్ గేమ్స్, సెల్ ఫోన్స్ కి పరిమితం అవుతున్నారని అన్నారు. క్రీడల వల్ల శారీరక పట్టుత్వం పెరగడమే కాకుండా నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని అన్నారు. ఉపాధ్యాయులు సైతం పిల్లలు ఆటలు ఆడే విధంగా వారిని ప్రోత్సహించాలని, ఆ వాతావరణం కల్పించాలని అన్నారు.

**- కబడ్డీ, ఖోఖో లలో పోటీలు....**

మండల స్థాయి క్రీడోత్సవాల్లో భాగంగా గురువారం నుండి శనివారం వరకు 14, 17 సంవత్సరాల లోపు వయస్సు పిల్లలకు కబడ్డీ, ఖో ఖో లలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి సొల్లు సారయ్య తెలిపారు. గురువారం ఖోఖో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, శుక్రవారం కాబట్టి శనివారం ఫైనల్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, సత్య ప్రసాద్, భాగ్యలక్ష్మి, రేణుక, ప్రవీణ్, ఎడ్వర్డ్ శ్రీనివాస్, సత్యం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ

## - ప్రజలను భయభ్రాంతులు కలిగిస్తే కఠిన చర్యలు
## - రౌడీ షీటర్స్ సత్ప్రవర్తనతో జీవితాలను సరిదిద్దుకోవాలి
## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య వేములవాడ**

వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ రకాల నేరాలలో నిందితులుగా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు ఉన్న వారికి వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ కౌన్సిలింగ్నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక



కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటంతో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రేడ్డి,సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు మారుతి,పృథ్వీందర్ గౌడ్,అంజయ్య, సిబ్బంది ఉన్నారు.



# సీనియర్ సివిల్ జడ్జి ఆధ్వర్యంలో బాల సదన్, శిశు గృహ సందర్శన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాల సదన్, శిశుగ్రహాలను సందర్శించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని తెలిపారు. బాలసదన్, శిశు గృహాలలోని వంట మరియు ఆహార పదార్థాలను నిలువచేసే గదులను తనిఖీ చేశారు.




ఆహార పదార్థాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా శిశు గృహాలో ఉన్న పిల్లల ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శిశు గృహము తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని, పిల్లలకి అనారోగ్య సమస్య తలెత్తినప్పుడు ఆసుపత్రికి తీసుకెళ్లి వెంటనే చికిత్స చేపించాలని కోరారు. పిల్లల యొక్క ఆరోగ్య సమస్యలపై శ్రద్ధ వహించాలని కోరారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా నిర్వాహకులను ఆదేశించారు.ఇట్టి కార్యక్రమంలో జిల్లా చైల్డ్ లైన్ 1098 కోఆర్డినేటర్ ఆవుల సంపత్, శాంత, శిశు గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతో పాటు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ

### - ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలతో పాటు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు.ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని మినీ స్టేడియంలో గురువారం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి,క్రీడలను ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ వచ్చే ఒలంపిక్స్ లక్ష్యం గా రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేస్తాం అని ముఖ్యమంత్రి అన్నారని తెలిపారు. స్పోర్ట్స్ హబ్ గా గచ్చిబౌలి ని తీర్చిదిద్దుతాము అని ముఖ్యమంత్రి అన్నారన్నారు. రాష్ట్ర,కేంద్రం నిధులతో క్రీడల అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. గతంలో వివేకానంద మైదానం అభివృద్ధి కి నిదులు మంజూరు చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,జిల్లా అధికారులు డా.నరేష్,సాయిబాబా, కమిషనర్ సమ్మయ్య, డి వై ఎస్ వో రవి, టి ఎన్ జి వో సభ్యులు భోగ శశిధర్, రాజేందర్, నాగెందర్ రెడ్డి, రవి బాబు,నాయకులు రామ్మోహన్ రావు,కొలగణి సత్యం, సుధాకర్,గిరి,శరత్ రావు,గట్టు రాజు, చారి, ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు జాగ్రత్తలు వహించాలి

**సూర్య జగిత్యాల / సారంగాపూర్**

గ్రామాల్లోని ప్రజలు దోమల నివారణ కోసం ప్రత్యేక చర్య లు చేపట్టాలని జిల్లా ఉపవై ద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని పెంబట్ల కోనాపూర్ గ్రామాల్లో గురువారం ఇంటిం టా ఫీవర్ సర్వే నిర్వహించారు. అలాగే రెండు గ్రామాల్లో మెడికల్ హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని సూచిం చారు. నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణ చర్యలు తీసుకో వాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు,దోమల నివారణ తో నే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పెంబట్ల కోనాపూర్ గ్రామంలో ఇంటింటా తిరుగుతూ మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి టెస్టులు చేసి అవసరమైన వారికి మందులు అందించారు. సుమారు 100 మందికి మందులు పంపిణీ చేసి వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిని శివకుమారి, సీనియర్ అధికారి కుద్దుస్, సూపర్వైజర్ కిషోర్, ఎం ఎం ఎల్ హెచ్ పి లు సుష్మ, సంపూర్ణ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాన్ని ఆపాలని ఫిర్యాదు

**సూర్య,రాయికల్**

మండలంలోని మైతాపూర్ గ్రామంలోని కోరుట్ల వెళ్లే దారిలో ఇందిరమ్మ విగ్రహం వద్ద గల ప్రభుత్వ భూమిలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపట్టారని దానిని తొలగించాలని కోరుతూ గ్రామస్తులు డిప్యూటీ తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని అట్టి ప్రభుత్వ భూమిలో గత 40 సంవత్సరాలుగా గ్రామంలోని అన్ని వర్గాలకు చెందిన గేదల మంద ఆవాసంగా ఉన్నదని కానీ ప్రస్తుతం అట్టి భూమిలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణం చేపట్టడంతో గేదెల మందకు స్థల కొరత ఏర్పడిందని,వెంటనే అధికారులు స్పందించి అట్టి అక్రమ నిర్మాణంను తొలగించి,గ్రామస్థులకు న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులకు విన్నవించారు.ఈ కార్యక్రమంలో వివిధ కులాలకు చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆకస్మి కంగా సందర్శించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే ఆసుపత్రిలోనీ వార్డులలో తిరిగి రోగులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ప్రజలకు అందుతున్న సేవల పట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఆసుపత్రిలో నీ పలు సమస్యలతో పాటు,మరుగు దొడ్ల సమస్య ఎమ్మెల్యే దృష్టికి ఆసుపత్రి సిబ్బంది తీసుకెళ్లగా,సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు గన్నే రాజీ రెడ్డి,డా.శశి కాంత్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కొరకు - కుటుంబాల నిర్ధారణ

**సూర్య పెగడపల్లి**

పెగడపల్లి మండల కేంద్రంలో గురువారం రైతు రుణ మాఫీ కొరకు 2 లక్షల లోపు వ్యక్తిగత రుణాలు తీసుకొని, రేషన్ కార్డులు లేని రైతులను, వారి కుటుంబ సభ్యులను రైతు భరోసా యాప్ లో రైతు కుటుంబాలుగా గుర్తించడం కొరకు వివరాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు రుణ మాఫీ పెగడపల్లి మండల ఇంచార్జీ, ఏ ఈ వో మల్లేశం పాల్గొన్నారు.




# ప్రజా పాలననా-రాక్షస పాలననా

**సూర్య సిరిసిల్ల టౌన్**

ప్రజా పాలన అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ కొత్తగా సెప్టెంబర్ 17 నుండి ప్రజా పాలన ప్రారంభం అంటే ఇన్ని నెలలు ఏం పాలన చేశారని సిరిసిల్ల పట్టణ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ ప్రశ్నించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుంకపాక మనోజ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి ప్రజా పాలన ప్రారంభం అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందని ఇన్ని నెలలుగా ఏం పాలన కొనసాగించారు ప్రజలకు చెప్పాలన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఉండేందుకు హైడ్రా పేరుతో డ్రామాలు చేస్తున్నారని ఆరోపించారు. రానున్న గ్రేటర్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాతో నాటకం ఆడుతుందని ఎలక్షన్స్ తర్వాత హైడ్రాను మూసేస్తారని అన్నారు.ప్రజలు ఒకవైపు విష జ్వరాలతో బాధపడుతున్నారని ప్రభుత్వ హాస్పిటల్లో వసతులు లేవని ఆరోపించారు. సిరిసిల్లలో కేటీఆర్ ఎమ్మెల్యేగా ఉన్నందున రాజకీయ కక్షతో చేనేత వస్త్ర పరిశ్రమను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని వారు ఆరోపించారు.బండి సంజయ్ ఒక కార్పొరేటర్ మాట్లాడినట్లు మాట్లాడుతున్నారని కేంద్ర సహాయ మంత్రి అనే విషయం మర్చిపోయాడని ఆరోపించారు.



# దేవాలయ పున:నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎల్ఏ

**సూర్య గన్నేరువరం**

మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం గుండ్లపల్లి గ్రామంలోని పురాతన శ్రీ రంగనాయకుల స్వామి దేవాలయ పున:నిర్మాణ పనులకు గురువారం గౌరవ మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపన చేసినారు.

# విద్యతో పాటు యువత క్రీడల్లో రాణించాలి

**సూర్య, రాయికల్**

విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు అడ్వకేట్ మచ్చ శేఖర్ అన్నారు.గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భ ంగా రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు పారిపెల్లి గంగాధర్,బత్తిని భూమయ్య,ఆకు రాజేందర్ లను సాలువ, మెమొ ంటోతో ఘనంగా సన్మానించారు.వాలీబాల్ యువ క్రీడాకారులకు క్లబ్ సభ్యులు రెండు వాలీబాల్ ను అందించారు.ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ యువత,విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు.గ్రామీణ క్రీడాకారులను గుర్తించి క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యా యుల పాత్ర కీలకమన్నారు.క్రీడాకారులను తయారు చేసి జిల్లా, రాష్ట్రస్థాయి లో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు. క్రీడ లతో మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి దూరం చేసి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ జడ్ సి మ్యాకల రమేష్,లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్,బాస్కెట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడాకారులు లయన్స్ వాసం ప్రసాద్,దాసరి గంగాధర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,రమేష్, ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర్ శర్మ, గంగరాజం,లక్కడి రాజారెడ్డి,వాలీబాల్ క్రీడాకారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి

**- వార్షిక తనిఖీల్లో భాగంగా మల్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్**

**- మల్యాల పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు బేష్**

**సూర్యమల్యాల**

ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ ని సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ అశోక్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం మల్యాల పోలీస్ స్టేషన్ ను తనిఖీలు చేశారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయని అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు దూరంగా ఉన్నప్పటికీ 10 నిమిషాల్లో చేరుకునే విధంగా పని చేస్తున్నారని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు




భేషుగ్గా ఉందని అన్నారు. ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసుల గురించి, మరియు పెండింగ్ ఉన్న కేసులపై రివ్యూ చేయడం జరిగింది. పోలీస్ స్టేషన్ ల పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధి ంచిన వివరాలని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ0లో 5%ం% అమలు చేసిన తీరును, విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రిసెప్షన్ వర్టికల్ నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు ను పిటిషన్ మేనేజ్మెంట్లో ఎంట్రీ చేసిన డాటా ను తనిఖీ చేశారు. రిసెప్షన్ఈస్ట్ గా ప్రతి దరఖాస్తు పై తప్పనిసరిగా పిటిషన్ మేనేజ్మెంట్ లో జనరేట్ చేసినా రిసిప్ట్ ఇవ్వాలని సూచించారు. రికార్డుల ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5%ూ% విధానాన్ని పాటిస్తూ పరిశు భ్రంగా ఉండేటట్లు అదేవిధంగా సిస్టం, ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ అంతా పరిశు భ్రంగా గా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్పీ అశోక్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘు చంధర్, DCRB ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మల్యాల సి.ఐ రవి ,ఎస్సై నరేష్ పోలీస్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# బిజెపిసభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- బిజెపి నేతలు బాస సత్యనారాయణరావు, గుగ్గిల్లపు రమేష్**

**సూర్య కరీంనగర్ టౌన్**

సెప్టెంబర్ ఒకటి నుండి ప్రారంభమయ్యే బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు భాష సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల్లపు రమేష్ పిలుపునిచ్చారు. బిజెపి కరీంనగర్ ఒకటవ పట్టణ ఇన్చార్జి, కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం సభ్య త్వ నమోదు పై కార్యశాల సమావేశం జరి గింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూప్రపంచంలోనే అత్య ధిక సభ్యత్వం కలిగిన పార్టీగా బిజెపికి గుర్తింపు లభించిందని, గతంలో చైనా కమ్యూనిస్టు పార్టీకి ఆ ఖ్యాతి ఉండేదని ,2014 తర్వాత దాన్నివెనక్కినెట్టిందనివ్యాఖ్యానించారు. ప్రపంచం లోనే అతిపెద్ద పార్టీగా బిజెపి అవతరి ంచడానికి ప్రధాన కారణం క్యాడరేనని, బిజెపి క్యాడర్ బేస్డ్



పార్టీ అని , వ్యక్తుల కోసం కాకుండా దేశం కోసం పనిచేసే పార్టీ అని అన్నారు. 2014 లో పార్టీలో సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ జరిగిందని, పదేళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. పార్టీ కొత్త సభ్యత్వ నమోదు లో పార్టీ నేషనల్ చీఫ్ మొదలుకొని పోలింగ్ బూత్ స్థాయి వరకు ప్రస్తుతం కొనసాగుతున్న సభ్యులంతా పాత సభ్యత ్వాన్ని రెన్యువల్ చేసుకుంటారన్నారు. అలాగే సన్నాక సమావేశాలు, వర్క్ షాపులు నిర్వహించి పోలింగ్ బూత్ స్థాయి నుండి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. సభ్యత్వ నమోదు తో పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు దోహదపడుతుందని , ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు కోసం తగిన కృషి చేయాలన్నారు. ఇట్టి సమావేశంలో సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ జాడి బాల్ రెడ్డి , టౌన్ వన్ సభ్యత్వ నమోదు కన్వీనర్ నరహరి లక్ష్మారెడ్డి, . కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, జిల్లా నాయకులు ఎడమ సత్యనారాయణ రెడ్డి, మీడియా కన్వీనర్ కటకం లోకేష్ , ధర్మారపు వెంకటస్వామి, వడ్నాల కోటేశ్వర్,టౌన్ వన్ కో కన్వీనర్లు కొమ్మెర రవీందర్ రెడ్డి, జానపట్ల స్వామి, సభ్యత్వ నమోదు కో కన్వీనర్ కైలాస నవీన్, బోయిన శ్రీనివాస్, శక్తి కేంద్రం ఇన్చార్జిలు, బూత్ ప్రెసిడెంట్, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా జీవన్ రెడ్డి?

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గడ్డం జీవన్ రెడ్డి నియామకం కానున్నారని మండలం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జోరుగా చర్చించుకుం టున్నారు. మల్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి బీసీ మహిళ కు రిజర్వేషన్ కాగా చైర్మన్ గా మల్యాల మండలానికి చెందిన సీనియర్ నాయ కులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న మల్యాల మండలం లోని ముత్యం పేట గ్రామ మాజీ సర్పంచ్ సతీమణికి దాదాపు గా కన్ ఫాం అయినట్టు విశ్వసనీయ సమాచారం. గడ్డం జీవన్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రతి పక్షం లో ఉన్నప్పుడు అత్యంత సన్నిహితుడిగా పార్టీ కార్యక్రమాలు ప్రతి పక్ష పాత్రను కొడిమ్యాల మండలం లో ముందుడీ అన్నీ తానై పార్టీ కార్యక్రమాలల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కష్ట సుఖాలలో తన వంతు పాత్రను పోషిస్తూ వారికి అండగ నిలిచారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజక వర్గం లోని అన్ని మార్కెట్ కమిటీ పాలక వర్గాలకు తన గెలుపు కోసం అహర్నిశలు శ్రమించిన వారికీ ప్రాధాన్యతను ఇస్తున్నారు. ఇదే ఉద్దేశంతో కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం జీవన్ రెడ్డి గతంలో వార్డు మెంబర్ గా గెలిచి కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతి కి ఉప సర్పంచ్ గా భాధ్యతలు నిర్వహించారు. జీవన్ రెడ్డి ఉప సర్పంచ్ గా భాధ్యతలు నిర్వహిస్తున్న సందర్భంలో అప్పటి అధికార పార్టీ నాయకులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. పార్టీ మారాలని ఒత్తిడి చేశారు.



ఎలాంటి ఒత్తిళ్లకు లొంగ కుండా ఉండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు ప్రధాన అనుచరుడిగా ఉంటూ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు. అప్పటి అధికార పార్టీ ఏకంగా జీవన్ రెడ్డి ఉప సర్పంచ్ పదవికి అవిశ్వాసం పెట్టీ పదవి నుండి తప్పించారు. పదవి పోయిన పరవాలేదు కానీ పార్టీ మారను అని కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగుతూ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తోనే తన రాజకీయ ప్రయాణాన్ని కొనసాగించారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,పార్టీ గెలుపు కోసం కష్టపడ్డ వారికీ తప్పకుండా న్యాయం చేస్తాను అని మాటా ఇచ్చారు. ఇచ్చినా మాటా ప్రకారం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన గడ్డం జీవన్ రెడ్డి కి మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి నీ ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. గత కొన్ని రోజుల నుండి కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతి సర్పంచ్ పదవి జనరల్ గా రిజర్వేషన్ వస్తె పోటీ చేసి గెలవాలని పట్టుదలతోటి పని చేసుకుంటూ తన క్యాడర్ ను పెంచుకుంటూ ప్రజలతో మమేకమవుతూ ప్రజా సమస్యల పై నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం తన వంతు పాత్రను పోషిస్తూ ఉన్నారు. తనను కొంత మంది కావాలని ఉప సర్పంచ్ పదవి నుండి తొలగించడం జరిగింది అని అదే చాలెంజ్ గా పట్టుదాలతోటి సర్పంచ్ పదవి జనరల్ గా రిజర్వేషన్ వస్తె ప్రజల మద్దతుతో యువకుల మద్దతుతో పోటి చేసి గెలవాలని పట్టుదలతో ఉన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాలకు అనుగుణంగా నడుచు కుంటూ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పదవి నీ చేపట్టి మరింత ఉత్సాహంగా ప్రజలకు రైతులకు యువకులకు సేవ చేసి వారి మన్ననలు పొంది ప్రజల మద్దతుతో కొడిమ్యాల మేజర్ గ్రామ పంచాయతి కి సర్పంచ్ పదవికి పోటీ చేసి విజయం సాధించాలని పట్టుదలతో ఉన్నారనీ ఆ విధంగా ప్రయత్నాలు సాగుతున్నాయి అని జీవన్ రెడ్డి అనుచరుల నుండి విశ్వసనీయ సమాచారం. ప్రస్తుతం మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గడ్డం జీవన్ రెడ్డి నియామకం కానున్నారని ఇదీ కూడా వారం పది రోజులలో అధికారికంగా ప్రకటించనున్నారు అని విశ్వసనీయ సమాచారం. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా గడ్డం జీవన్ రెడ్డి భాధ్యతలు చేపట్టి,రానున్న రోజులలో సర్పంచ్ గా పోటీ చేస్తారు అని గడ్డం జీవన్ రెడ్డి అనుచరుల నుండి విశ్వసనీయ సమాచారం.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని మూటపల్లి,అల్లిపూర్ గ్రామాలకు చెందిన పలువురి కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు. మూట పెల్లి మాజీ సర్పంచ్ అబ్బారి రాజేశం ఆత్తమ్మ భాగీర్తమ్మ, మాజీ సర్పంచ్ ఏనుగు రాజీరెడ్డి భార్య సరోజన,బామన్ల గంగాధర్ అను వ్యక్తి మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు .గ్రామానికి చెందిన ఏలేటి రాంరెడ్డి రోడ్డు ప్రమాదం లో గాయపడగా వారిని పరామర్శించి,ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే అల్లిపూర్ గ్రామానికి చెందిన శేఖర్ (డా.గురువారెడ్డి ఆసుపత్రి కాంపౌండర్) భార్య గాయత్రి మరణించగా,వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించారు. వీరి వెంట రాయికల్ మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు,ప్యాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,నాయకులు కోల శ్రీనివాస్,అచ్యుతరావు,బెక్కంతిరుపతి,చంద్ర తేజ, పవన్,రమేష్,జక్కుల చంద్రశేఖర్,రఘు,వేణు, రాజేందర్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తిరు పతిరెడ్డి, నరేష్,ముకీద్,ప్రవీణ్,నరేష్,అమాన్, రఘు, జహంగీం ్,రాకేష్, ఫయాజ్, తదితరులు ఉన్నారు.

## ఇంటింటి సర్వే

**సూర్య ఇబ్రహీంపట్నం**



BLO హౌస్ టూ హౌస్ సర్వే పరిశీలన చేయటం జరిగింది. మండలంలోనీ కోజన్ కొత్తూరు,ఎర్దంది, కోమటి కొండాపూర్,వర్శకొండ గ్రామంలలో ప్రతి BLO హౌస్ టూ హౌస్ సర్వే రిజిస్టర్ లో ప్రతి ఇంటి వివరాలు ( పేరు/తండ్రి పేరు/లింగం/ రిలేషన్/వయస్సు /ఫోటో వివరాలు టిక్ చేయవలెను, చేర్పు ల జాబితా / తొలగింపుల జాబితా / సవరణల జాబితా/ ఓటర్ జాబితా వెంట పెట్టుకొని ఉండాలి ) అని ఆదేశాలు జారీ చేయ నైనది.



## అటెండర్ చొరవతో విద్యార్థులకు తప్పిన నడక యాతన

**సూర్య జూలపల్లి**

ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న అటెండర్ చొరవతో రహదారికి స్వచ్ఛందంగా మొరంపోసి చదును చేసిన ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్. పాఠశాలకు వెళ్లే దారి సుమారు కిలో మీటర్ మొత్తం గుంతలతో చిద్రం కాగా పాఠశాల వరకు బస్సులు రాకపోవడంతో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని అటెండర్ సంకెళ్ళ లక్ష్మి రాజం చొరవ తీసుకొని పెద్దాపూర్ ట్రాక్టర్ యూని యన్ అద్యక్షులు పెసరి పెద్దన్నను సంప్రదించగా 15 ట్రాక్టర్ల మొరం పోయి ంచి బ్లేడ్ ట్రాక్టర్ తో తారు రోడ్డు నుండి పాఠశాల వరకు గుంతలను చదును చేయడంతో విద్యార్థులకు నడకయాతన తప్పిందని యూనియన్ సభ్యు లందరికీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేయాలి

**- రైల్వే జీఎంకు వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపెల్లి నియోజకవర్గ పరిధిలో పెండింగ్ లో ఉన్న రైల్వే అండర్, ఓవర్ బ్రిడ్జ్ ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట రమణారావు,ఆర్ అండ్ బి డెవలప్మెంట్ చైర్మన్ రామ్ రెడ్డి, ఎంపీలు కిరణ్ కుమార్ రెడ్డి బలరాం నాయక్ లతో కలిసి సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ రైల్వే గేటు ల వద్ద అండర్ ఓవర్ బ్రిడ్జిలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఈ సమస్యను పరిష్కరించడానికి రైల్వే గేట్ ల వద్ద బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేయడానికి ఆలస్యం అవుతున్నందున రైల్వే జీఎంను కలిసి వినతపత్రం అందించినట్లు తెలిపారు. సానుకూలంగా స్పందించిన జీఎం వెంటనే బ్రిడ్జి నిర్మాణాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు.



# రోడ్డెక్కిన రైతన్నలు – ప్రభుత్వ తీరుకు నిరసనగా గళం విప్పిన రైతన్న

**సూర్య మేడిపల్లి**

ఉమ్మడి మేడిపల్లి మండల కేంద్రంలో గురువారం రోజు రైతులపట్ల ప్రభుత్వ తీరుకు నిరసనగా మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రైతులు బైటాయించి ధర్నా,రాస్తా రోకో నిర్వహించారు. ధర్నా లో మండలంలోని వివిధ గ్రామాల రైతులు పార్టీలకు అతీతంగా స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలివచ్చారు.రైతులపట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగడుతూ ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు.బేషరతుగా రుణ మాఫీ కానీ రైతుల లిస్ట్ ను వెంటనే ప్రకటించి రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా 15000ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేయాలని నినాదాలు చేశారు.ఎన్నికలకు ముందు రైతులకు హామీల రూపంలో మాయమాటలు చెప్పి రైతుల ఓట్లతో



గద్దెనెక్కి ఇచ్చిన హామీలను మరిచిపోతే గత ప్రభుత్వాల గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మేడిపల్లి మండల రెడ్డి సంఘం ప్రెసిడెంట్ నోముల నరసింహారెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అన్నారు. రుణమాఫీ విషయంలో ఆంక్షలు పెట్టటం ప్రభుత్వానికి సరియైన పద్ధతి కాదన్నారు. వానాకాలం పంట వేసి 50రోజులు గడసినా రైతు భరోసా ఇంతవరకు అమలు చేయక పోవటం తో రైతులు అప్పులు చేసి పంటలు వేశారని,వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం శ్రమించి పంటను సాగు చేసి అన్నంపెట్టే రైతన్నలను ప్రభుత్వం కానీ,రాజకీయ నాయకులు కానీ గుర్తించకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఈ రోజు జరుగుతున్న ధర్నా రాజకీయ నాయకుల మోసాలకు ప్రతిరూపం కాదా అని ప్రశ్నించారు.రైతులను మోసం చేస్తే గత ప్రభుత్వాల గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు.రైతుల ఆగ్రహ జ్వాలలకు గురి కాక ముందే రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా ను వెంటనే ప్రకటించి రైతులందరినీ ఆదుకోవాలని కోరారు. మండల కేంద్రంలోనీ తహసీల్దార్ వసంత,వ్యవసాయ అధికారి మహమ్మద్ షాహిద్ అలీ వచ్చి రైతుల నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా ను విరమించారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన 195 మంది లబ్ధిదారులకు గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి బత్తిని శ్రీనివాస్ గౌడ్ ముత్యం శంకర్ గౌడ్ నేరెళ్ల సతీష్ రెడ్డి లక్ష్మణ్ చారి శనిగారపు తిరుపతి దిండు ప్రవీణ్ కుమార్ ముత్యాల నర్సింహారెడ్డి మ్యాక లక్ష్మణ్ కటకం వినయ్ కోలకాని మారుతి తాళ్ల హరినాథ్ మద్రి లక్ష్మణ్ తొట్ల చంద్రశేఖర్ ముప్పారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్ ను వర్తింపజేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



అంగన్వాడీలకు ఆయాలకు కార్యకర్తలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేస్తు సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రెండు లక్షలు,ఆయాలకు లక్ష రూపాయలు అందించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రజలు ప్రభుత్వానికి వారధిగా గర్భిణీలు,బాలింతలు, చిన్నపిల్లలకు,పౌష్టికాహారం అందిస్తు విద్య బోధన చేస్తూ అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములైన అంగన్వాడి ఉద్యోగులకు నష్టం చేకూర్చే విధంగా గత ప్రభుత్వం జీవో నెంబర్ 10 తీసుకువచ్చి అన్యాయం చేసిందన్నారు.రిటైర్మెంట్ సమయంలో వారికి ఎలాంటి ప్రయోజనం కలగడం లేదన్నారు.అంగన్వాడి ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని పెద్ద ఎత్తున పోరాటాలు చేపట్టిన సందర్భంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం మాటను వెనక్కి తీసుకొని జీవో నెంబర్ 10 ప్రకారమే టీచర్లకు లక్ష రూపాయలు, ఆయాలకు 50 వేలు మాత్రమే అందిస్తుందని ఆరోపించారు.బెనిఫిట్స్ తగ్గించి ఇవ్వకుండా, టీచర్లకు రెండు లక్షలు,ఆయాలకు లక్ష రూపాయలు అందించి,వేతనంలో సగం పెన్షన్ అందించాలని ఎల్లారెడ్డి డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అన్నల్దాస్ గణేష్,సిఐటియు ప్రధాన కార్యదర్శి కోడం రమణ తదితరులు పాల్గొన్నారు.



## చదువు తో పాటు క్రీడల్లో రాణించాలి.

**- జాతీయ క్రీడా దినోత్సవం-ఆటల పోటీలు**

**సూర్య, ఇల్లంతకుంట..**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ప్రతిభ చూపించాలని ప్రధానోపాధ్యాయురాలు ఎం. ప్రేమలత అన్నారు.గురువారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హాకీ మాంత్రికుడు 'ధ్యాన్ చంద్ 'జయంతిని పురస్కరించుకొని 'జాతీయ క్రీడా దినోత్సవంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి,క్రీడలపోటీలు నిర్వహించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ,విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్ సి.హెచ్.సంపత్ రావు ఆటల పోటీలను నిర్వహించారు,గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. గిడుగు రామమూర్తి పంతులు( వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు) జయంతిని పురస్కరించుకొని 'తెలుగు భాషా దినోత్సవం 'సందర్భంగా తెలుగు భాష ఔన్నత్యాన్ని గురించి వివరించారు.

### 6,7 తరగతులకు స్మార్ట్ టీవీల అందజేత..

8,9,10 తరగతులకు ప్రభుత్వం డిజిటల్ క్లాసుల కొరకు ఐఎఫ్ పి (ఇంట్రాక్టివ్ ఫ్లాట్ ప్యానల్)బోర్డులను 'మన ఊరు– మనబడి' కింద పాఠశాలకు అందజేశారు. 6,7 తరగతులకు అటువంటి సౌకర్యం లేదని గ్రహించిన మండలంలో పూర్వ విద్యాధికారిగా పని చేసిన ఐరెడ్డి ప్రతాపరెడ్డి– విజయల కుమారుడు,ఐరెడ్డి ప్రదీప్ రెడ్డి(ఆంగ్ల ఉపాధ్యాయులు)– రమాదేవి(టీచర్) ప్రోత్సాహంతో ఆరు,ఏడు తరగతులకు రెండు స్మార్ట్ టీవీలను(సుమారు 50 వేల విలువగలవి )అందజేశారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎం.ప్రేమలత, ఉపాధ్యాయులు వి.మహేష్ చంద్ర,శ్రీ ఆర్ రమణారెడ్డి, ఎస్.మధుసూదన్ రావు, ప్రదీప్ రెడ్డి, ఎమ్.లత, పి. అనిల్ కుమార్, పి. సునీత, సి.హెచ్.పుష్పలత, ఏ.కవిత, పి.స్వప్న,సి హెచ్ .సంపత్ రావు, వి.సరిత, సత్తయ్య, శ్రీ ఫయాజ్ మహమ్మద్,సుజాత దేవి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోరా జాన్సన్ లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**

నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలల్లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు మార్చ్ కవాతు నిర్వహించారు.తదుపరి క్రీడల సందర్భం వేడుకల్లో భాగంగా విద్యార్థులతో ప్రమాణ స్వీకార%శ% నిర్వహించారు.అనంతరం సింహాచలం హరికృష్ణ మాట్లాడుతూ క్రీడలు, ఆటలు విద్యార్థుల్లో ధేహ ధారుధ్యానికి దోహద పడతాయని పేర్కొన్నారు. తదుపరి పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగల సంతోష్ రెడ్డి గార్లు.. అలాగే ఆగష్టు 29 వ తేధిన జరుపుకొనే ఉమ్మడి తెలుగు బాషా దినోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు ఈ సందర్భంగా పాఠశాల. చైర్మన్, డైరెక్టర్లు స్పోర్ట్స్ లాంప్ ని వెలిగించి బెలూన్లనీ గాలిలో ఎగురవేశారు అలాగే జెర్సీ టీ షర్ట్ ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో విద్యార్థులు వివిధ రకాల విన్యాసాలని, సాంస్కృతిక నృత్యాలను, తెలుగు బాష యొక్క గొప్ప తనాన్ని తెలిపే గేయాలని ప్రదర్శించారు. అనంతరం. పాఠశాల యాజమాన్యం తెలుగు ఉపాధ్యాయులను, పి. ఇ. టీలను ఘనంగా సత్కరించారు. గెలుపొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంచార జాతుల పిల్లలకి గురుకులాలలో నేరుగా సీట్లు కేటాయించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సంచార జాతుల వర్గాలకు చెందిన పిల్లలకు ఏ పరీక్ష లేకుండా నేరుగా గురుకులాలలో సీట్లు ఇవ్వాలని ఎంబీసీ జిల్లా అధ్యక్షుడు కంసాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల తెలంగాణ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వెనుకబడిన సంచార జాతుల కుటుంబాలకు చెల్లించని లక్ష రూపాయల బందు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని,ఎంపీసీ నామినేటెడ్ చైర్మన్ పదవి,ఎంబీసీ వర్గాలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో ఎంబీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్యాల దేవరాజు,ప్రధాన కార్యదర్శి మేకల భాస్కర్,సలహాదారులు కర్నే జంపయ్య,ఆర్గనైజర్ మల్యాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణం చిన్నది దోమకాటుతో ప్రమాదం పెద్దది?

**సూర్య శంకరపట్నం**



శంకరపట్నం మండలం కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ వెనక ఉన్న ఇండ్ల మధ్యలో కాళీ స్థలంలో 15 రోజుల క్రితం కురిసిన వర్షం వలన గుంతల్లో నిలిచిన మురికి నీరు పై నిలిచిన దోమల కాటు వల్ల ప్రజల ఆరోగ్య ప్రమాదకరంగా మారుతున్నాయని అధికారులపై ఆవేదన వ్యక్తం చేస్తున్న కాలనీ ప్రజలు మంగళవారం నాడు మాట్లాడుతూ మలేరియా, డెంగీ, చికున్ గున్యా పేర్లు వినని వారు ఉండరని. దోమవల్ల వ్యాపించే ప్రాణాంతకమైన జ్వరాలివి. చిన్నదోమ ఎంత పెద్ద ప్రమాదాన్ని తీసుకువస్తుందో చెప్పడానికి ఈ జ్వరాలే ఉదాహరణ. ఇండ్లల్లో మనుషుల రక్తాన్ని పీల్చి వ్యాధుల బారిన పడవస్తున్నాయి. ఈ దోమల బెడద మురికి గుంతల ప్రాంతాల్లో ఎక్కువగా ఉంది. ఈ దోమల బారిన పడకుండా వాటిని తరిమి కొట్టే జాగ్రత్తలు తీసుకుంటేనే అనారోగ్యాల బారిన పడకుండా ఉండగలమని సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది తక్షణ స్పందించి చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యాలను ప్రాణాలను కాపాడాలని కాలనీవాసులు గ్రామ సిబ్బందిపై అధికారులపై ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని పలు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ అప్పగింత

**- ఎస్సై కొత్తపల్లి రవి.**

**సూర్య శంకరపట్నం**



సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు కేశవపట్నం ఎస్ ఐ, కొత్తపల్లి రవి గురువారం నాడు సెల్ ఫోన్ ను అప్పగించారు. బాధితులు తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామానికి చెందిన పోలవేణి ఓదెలు తమ సెల్ ఫోన్ కేశవపట్నంలో పోయిందని సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయగా ఎస్సై రవి దర్యాప్తులో సి ఈ ఐ ఆర్ పోర్టల్ పరిశీలనలో మొబైల్ ని కనుక్కోవడం జరిగింది తిరిగి దర్యాప్తు లో పోలీసులు ఫోన్ ను స్వాధీనం చేసుకొని. బాధితునికి వారి ఫోన్ అప్పగించారు. సెల్ ఫోన్ ను వెతకడంలో కృషి చేసిన కానిస్టేబుల్ ఎస్ ఐ రవి ని కృతజ్ఞతలు తెలుపుతూ అభినందించారు.

